స్కాన్ చేయండి...
పేపర్ చదవండి...

అక్షర **రాజముద్ర**
www.rajamudranews.com
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
RNI No: TELTEL/2024/86684

మంగళవారం | 27.05.2025 | సంపుటి : 2 | సంచిక :115 | పేజీలు : 8 | వెల : 2/-

**విలేకరులు కావలెను**

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 91824 74575



06

## పాకిస్థాన్ ఉగ్రవాదుల పుట్ట..

ప్రపంచంలో మరెక్కడా అంత మంది లేరు : గులాం నబీ ఆజాద్



## మళ్లీ పెరుగుతున్న కొవిడ్ కేసులు..

ఐసీఎంఆర్ చీఫ్ ఏమన్నారంటే?

06



# 30న పీసీసీ కార్యవర్గం, మంత్రివర్గ విస్తరణ ఖరారు?

- దిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే అందుబాటులో లేనందువల్లే..
- నలుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలకు కార్యవర్గంలో చోటు!
- ఒక ఎంపీకి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి దక్కే అవకాశం

**హైదరాబాద్:** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం ఎంపిక ఈ నెల 30కి వాయిదా పడ్డాయి. వాస్తవానికి సోమవారమే ఈ రెండింటికీ నేతల పేర్లను కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారుచేయాల్సి ఉంది. దీనిపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఆది, సోమవారాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ కీలక చర్చలు జరిపారు. రాహుల్ గాంధీతో మహేశ్‌కుమార్‌గౌడ్ భేటీ అయ్యారు. కానీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే సోమవారం దిల్లీలో అందుబాటులో లేనందున ఎంపిక నిర్ణయాన్ని 30కి వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఖర్గేతో ఈ నెల 30న సమా వేశం ఉ ంటుందని.. ఆ రోజున మళ్లీ దిల్లీకి రావాలని సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్‌లకు అధిష్ఠానం సూచించినట్లు తెలిసింది. అదే రోజు మంత్రివర్గం, పీసీసీ కార్యవర్గ నేతల పేర్లను ఖరారు చేయనున్నట్లు సమాచారం.

మిగతా 2 లో

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

- మనకు హాని కలిగించే చర్యలతోనే సరి
- భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు



భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.

**గాంధీనగర్, మే 26 :** ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీ మణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసే లా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుం టోందని మండిపడ్డా రు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశించుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014 లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకు న్నారు. తొలుత గుజ రాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందిం చారని వ్యాఖ్యానిం చారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపా యల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారం భించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు.

మిగతా 2 లో

# కేటీఆర్‌కు నోటీసులు

- ఫార్ములా-ఈ కేసులో 28న విచారణకు రావాలని పిలుపు
- విదేశీ పర్యటన కారణంగా ఆ రోజు హాజరు కాలేనన్న మాజీ మంత్రి



02

ఫార్ములా-ఈ రేసు కేసు దర్యాప్తులో భాగంగా మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు అవినీతి నిరోధకశాఖ(అనిశా) మరోమారు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 28వ తేదీన తమ ఎదుట విచారణకు హాజరు కావాలని పేర్కొంది. అయితే విదేశీ పర్యటనల కారణంగా ఆ రోజు హాజరు కాలేనని, తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతానని కేటీఆర్ రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. 2024 ఫిబ్రవరి 10న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన ఫార్ములా-ఈ రేసులో అవకతవకలు జరిగాయని, అనుమతులు లేకుండానే అప్పటి భారాస ప్రభుత్వం విదేశీ సంస్థకు రూ.55 కోట్ల నిధులు చెల్లించిందన్న ఆరోపణలపై అనిశా కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.



02

## రానున్న మూడ్రోజులు భారీ వర్షాలు

- ఉభయ తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక
- హైదరాబాద్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ కష్టాలు


# బ్యారేజీల పునరుద్ధరణపై నిర్ణయాలను అమలు చేయండి

- అధికారులకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశం
- ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పనులపైనా మంత్రి సమీక్ష



**హైదరాబాద్:** కాళేశ్వరం బ్యారేజీలపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్‌ఏ) ఇచ్చిన తుది నివేదిక ఆధారంగా తదుపరి కార్యాచరణపై స్పష్టతకు రావడంలో జాప్యం జరగకుండా చూడాలని అధికారులను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఎన్డీఎస్‌ఏ సిఫార్సు మేరకు చేయాల్సిన పరీక్షలేంటి, ఏ పరీక్షలు ఎవరితో చేయించాలి, ఏ బ్యారేజీకి ఏయే పనులు చేయాలి... తదితర అంశాలపై నిర్ధారణకు రాకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

మిగతా 2 లో



## అందాల పోటీలకు 200 కోట్లు

- రైతన్నలకు మాత్రం మొండిచేయి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు

03

# 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

- కాంగ్రెస్ వస్తే కరెంట్ కేసీఆర్ ఉండదన్నారు
- మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

03





## సిరిసిల్లలో కాంగ్రెస్, భారాస నేతల ఘర్షణ

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం ఫొటో పెట్టేందుకు కాంగ్రెస్ నాయకుల యత్నం
- అడ్డుకున్న భారాస నాయకులు.. తోపులాట

03

## 2 నుంచి స్లాట్ బుకింగ్ విధానం

- వీలైనంత త్వరగా ఆధార్-ఈ సంతకం అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

03





## రానున్న మూడ్రోజులు భారీ వర్షాలు

- ఉభయ తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక
- హైదరాబాద్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ కష్టాలు

**హైదరాబాద్, మే 26 :** రానున్న మూడు రోజుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ సంవత్సరం ముందుగానే వర్షాకాలం వచ్చింది. గత కొద్దిరోజుల నుంచి దేశ వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక, తెలుగు రాష్ట్రాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. 27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపింది. ఈ అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది. అంతేకాదు.. ఈ నెల 27వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంది. ఆంధ్రప్రదేశ్ మీద ఈ అల్పపీడన ప్రభావం పడనుంది. ఇక, మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావారణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే మహా నగరం హైదరాబాద్‌లో సోమవారం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, మణికొండ, మెహిదీపట్నం, టోలిచౌకీ, మాసబ్‌ట్యాంక్, నాంపల్లిలో వర్షం పడింది.వర్షం కారణంగా ఐటీ కారిడార్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక, ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

(మొదటిపేజీ తరువాయి)

ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీ-యులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు.

## కేటీఆర్‌కు నోటీసులు

- ఫార్ములా-ఈ కేసులో 28న విచారణకు రావాలని పిలుపు
- విదేశీ పర్యటన కారణంగా ఆ రోజు హాజరు కాలేనన్న మాజీ మంత్రి



**హైదరాబాద్:** ఫార్ములా-ఈ రేసు కేసు దర్యాప్తులో భాగంగా మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు అవినీతి నిరోధకశాఖ(అనిశా) మరోమారు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 28వ తేదీన తమ ఎదుట విచారణకు హాజరు కావాలని పేర్కొంది. అయితే విదేశీ పర్యటనల కారణంగా ఆ రోజు హాజరు కాలేనని, తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతానని కేటీఆర్ రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. 2024 ఫిబ్రవరి 10న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన ఫార్ములా-ఈ రేసులో అవకతవకలు జరిగాయని, అనుమతులు లేకుండానే అప్పటి భారాస ప్రభుత్వం విదేశీ సంస్థకు రూ.55 కోట్ల నిధులు చెల్లించిందన్న ఆరోపణలపై అనిశా కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో నిధుల మళ్లింపు కోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరో కేసు నమోదు చేసింది. కేసులో నిందితులుగా ఉన్న కేటీఆర్, హెచ్‌ఎండీఏ మాజీ కమిషనర్ అర్వింద్‌కుమార్, మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను అనిశా, ఈడీ విచారించి.. వారి వాంగ్మూలాలను నమోదు చేశాయి. ఫార్ములా-ఈ సంస్థ సీఈవోను కూడా అనిశా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించారు. రాజకీయంగా కలకలం రేపిన ఈ కేసు గత కొంతకాలంగా స్తబ్ధంగా ఉండగా.. కేటీఆర్‌కు అనిశా మరోమారు నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది.

### రాజకీయ వేధింపుల్లో భాగంగానే కేసు : కేటీఆర్

తెలంగాణ ఆవిర్భావ వేడుకలు, భారాస రజతోత్సవ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు లండన్, అమెరికా పర్యటనలు ముందే ఖరారైనందున మే 28న విచారణకు హాజరు కాలేనని, విదేశాల నుంచి తిరిగివచ్చిన వెంటనే చట్టాన్ని గౌరవించే పౌరుడిగా దర్యాప్తు సంస్థ ఎదుట హాజరవుతానని అనిశాకు కేటీఆర్ లిఖితపూర్వకంగా తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయ వేధింపుల్లో భాగంగా నమోదు చేసిందే తప్ప ఈ కేసులో విషయం ఏమీ లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తున్నందుకే.. తనపై ప్రతీకారంతో నోటీసులు పంపారన్నారు. భారాస అంటే రేవంత్‌రెడ్డిలో భయం పెరుగుతోందన్న విషయం స్పష్టంగా అర్థమవుతోందన్నారు. 48 గంటల క్రితం నేషనల్ హెరాల్డ్ కేసు అభియోగపత్రంలో రేవంత్‌రెడ్డి పేరు బయటకు రాగా.. 24 గంటల తర్వాత ఆయన ప్రధాని మోదీతో పాటు భాజపా అగ్రనేతలతో సన్నిహితంగా మాట్లాడుతూ కనిపించారన్నారు. కేసులో రేవంత్‌రెడ్డి పాత్ర గురించి ఒక్క భాజపా నాయకుడూ మాట్లాడకపోవడం రెండు పార్టీల మధ్య ఉన్న అవగాహనకు నిదర్శనమని కేటీఆర్ మండిపడ్డారు.

# 30న పీసీసీ కార్యవర్గం, మంత్రివర్గ విస్తరణ ఖరారు?

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి పదవులకు పెద్దసంఖ్యలో ఎమ్మెల్యేలు పోటీపడుతున్నారు. నలుగురికి చోటుకల్పించాలని పార్టీ యోచిస్తోంది. వీరితోపాటు పీసీసీ పదవులకు పోటీపడుతున్న నేతల పూర్వాపరాలపై ఏఐసీసీకి వచ్చిన నివేదికల ఆధారంగా గత రెండు రోజులుగా ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. పీసీసీ రాష్ట్ర కార్యవర్గం ఎంపిక, కూర్పులో యువరక్తం.. కొత్తతరం నేతలకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని రాహుల్‌గాంధీ సూచించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వెడ్మ బొజ్జు, పర్ణికారెడ్డి, వంశీకృష్ణ, నాయిని రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వంటి యువతరం నేతలకు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవులు ఇవ్వాలని అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు తాజా సమాచారం. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా సైతం కొత్త తరం నేతలు, ఎమ్మెల్యేలను నియమించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. గత పీసీసీ కార్యవర్గంలో సీనియర్ ఉపాధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, ఉపాధ్యక్షులుగా నియమితులైన పలువురు సీనియర్ నేతలు సరిగా పనిచేయలేదని, వారికి గాంధీభవన్‌లో కేటాయించిన గదులకు కూడా ఎన్నడూ వెళ్లలేదని ఏఐసీసీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. అలాంటి నేతలకు రాష్ట్ర పార్టీ పదవులు ఇవ్వొద్దని కరాఖండిగా హెచ్చరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఈ సారి పీసీసీ కొత్త కార్యవర్గంలో అసలు సీనియర్ ఉపాధ్యక్ష నియామకాలే వద్దని గట్టి నిర్ణయం తీసుకున్నారు. సీనియర్ అనే పేరుతో ఎవరికీ పదవులు ఇచ్చేది లేదని, పనితీరే గీటురాయని ఏఐసీసీ స్పష్టం చేసింది. గుజరాత్, తెలంగాణ పీసీసీ కార్యవర్గాల ఎంపికలో దేశానికి ఆదర్శంగా నిలవాలని రాహుల్‌గాంధీ చెప్పారని నేతలు వివరించారు.

### 35 మంది ఉపాధ్యక్షులు..

పీసీసీ ఉపాధ్యక్షులుగా 35 మందిని నియమించాలని పేర్లను ప్రతిపాదించారు. వీరిలో ముగ్గురు లేదా నలుగురు ఎంపీలు, నలుగురు లేదా ఐదుగురు ఎమ్మెల్యేలకు చోటుకల్పించాలని పార్టీ పరిశీలిస్తోంది. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, నల్గొండ ఎంపీ రఘువీర్‌రెడ్డిలకు ఉపాధ్యక్ష పదవులు దక్కవచ్చని పార్టీవర్గాలు చెబుతున్నాయి. వీరిలో ఇద్దరు ఓసీ, మరొకరు ఎస్సీ అయినందున... జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ పేరును బీసీ కోటాలో ఇదే పదవికి అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఎమ్మెల్యేల్లో ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీల నుంచి ఒక్కొక్కరికి ఉపాధ్యక్ష పదవి ఇవ్వాలని యోచిస్తున్నారు. మాదిగలకు మంత్రివర్గ విస్తరణలో, పీసీసీ కార్యవర్గంలో సరైన ప్రాతినిధ్యం కల్పించాలని ఆ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డికి ఇటీవల విన్నవించారు. ఈ నేపథ్యంలో ఆ వర్గం నేతలకు తప్పనిసరిగా ఉపాధ్యక్ష పదవి ఇవ్వాలని పార్టీ యోచిస్తున్నట్లు నేతలు తెలిపారు. జిలాలవారీగా పార్టీ కోసం కష్టపడిన ముఖ్యనేతలకు ఉపాధ్యక్ష పదవులు ఇస్తారని సమాచారం. వాటిపై గత రెండు రోజులుగా చర్చించారు.

### ప్రధాన కార్యదర్శులుగా..

పీసీసీ ప్రధాన కార్యదర్శులుగా 75 మందిని నియమించాలని పేర్లను ప్రతిపాదించినట్లు నేతలు తెలిపారు. వీరికి ఉన్న అర్హతలు ఏమిటీ, పార్టీ కోసం ఎంతకాలం నుంచి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారనే అంశాలపై చర్చిస్తున్నారు. 2017 నుంచి కాంగ్రెస్‌లోనే ఉంటూ కష్టపడి పనిచేసిన వారికి ప్రాధాన్యమివ్వాలని ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సూచించినట్లు సమాచారం. అన్ని పదవులకు పెద్దసంఖ్యలో నేతల పేర్లను ప్రతిపాదించడంపైనా ఆమె ఆరా తీసినట్లు చెబుతున్నారు. వీరు పార్టీ కోసం ఏ మేరకు కష్టపడ్డారో చెప్పాలని వివరాలు అడిగినట్లు సమాచారం. గత పనితీరు చూసి ఎంపిక చేయాలని ఆమె సూచించినట్లు తెలుస్తోంది. ఇందువల్లే నేతల ఎంపికలో కొంత జాప్యం జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

### వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నలుగురు..

పీసీసీలో కీలకంగా భావిస్తున్న వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులకు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి, మైనార్టీ నేతలు ఫహీం, ఫిరోజ్‌ఖాన్‌ల పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. బీసీ కోటాలో పీసీసీ అధ్యక్షుడు ఉన్నందున ఈ వర్గం నుంచి ఉపాధ్యక్ష పదవికి కొందరి పేర్లను పరిశీలిస్తున్నారు. అయితే, వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కూడా కావాలని బీసీ వర్గానికి చెందిన పలువురు నేతలు పట్టుబడుతున్నారు. ఈ పదవులకు మరికొంత మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు పోటీపడుతున్నా వివిధ సమీకరణాల నేపథ్యంలో వారిని పక్కనపెట్టినట్లు నేతలు చెబుతున్నారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ నుంచి మంత్రులు లేనందున పీసీసీ కార్యవర్గంలో కీలక పదవులు ఇక్కడి వారికి ఎక్కువగా ఇవ్వాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

- ఎవరిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలుస్తాం
- గద్వాల నుంచి పలువురు బిఆర్ఎస్‌లో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన కెటిఆర్



**హైదరాబాద్, మే 26 :** తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గద్వాలకు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరగా వారికి కెటిఆర్ స్వగతం పలికారు. ఈసందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు- పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్‌లో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభి స్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## సూరారం కార్పోరేటర్‌పై కేసు

**హైదరాబాద్, మే 26 :** ఆర్థిక లావాదేవీల్లో జోక్యం చేసుకొని బెదిరించారంటూ జీహెచ్ఎంసీ పరిధిలోని సూరారం కార్పొరేటర్ సత్యనారాయణపై కేసు నమోదైంది. కోర్టు అనుమతితో ఆయనపై కేసు నమోదు చేసినట్లు- పోలీసులు వెల్లడించారు. ఇల్లు అమ్మిన డబ్బులు ఇవ్వాలంటూ అంజన్ గౌడ్ అనే వ్యక్తిని కార్పొరేటర్ బెదిరించినట్లు- ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అంజన్ గౌడ్ మనస్తాపం చెంది ఆత్మహత్యకు యత్నించాడు. అంజన్ గౌడ్‌ను కాపాడిన పోలీసులు కార్పొరేటర్‌పై కేసు నమోదు చేశారు.

## కేసీఆర్ ఎవ్వరినీ సరిగా నమ్మరు

- నమ్మిన వారినీ ఎక్కువ కాలం ఉండనీయరు
- కవిత విషయంలో ఎక్కడో తేడా వచ్చింది: ఈటెల



**హైదరాబాద్, మే 26 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. గులాబీ పార్టీలో ఏం జరుగుతుందో అనే ఉత్కంఠ రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఒకరిపై నెగటివ్ అభిప్రాయం పెంచుకుంటే ఇక ఆయనను ఒప్పించటం అసాధ్యమని అన్నారు. కవిత విషయం లోనూ ఇదే జరిగింది అని భావిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ తనకు తాను చక్రవర్తిలా భావిస్తారు. ఆయనను ఎవరు ప్రశ్నించకూడదు, విమర్శించకూడదు. ఆయన మాటే శాసనం, అని ఈటల వ్యాఖ్యానించారు. 20 ఏళ్ల పాటు కేసీఆర్‌తో పనిచేసిన అనుభవంతో మాట్లాడుతూ, అయన పక్కన ఉండటం అంటే పూర్తిగా ఆయన్ని అనుసరించాల్సిందే. ఆయన్ను విమర్శించినవారిని ఆయన సహించరు. అతని పాలన రాచరికపు ధోరణిలో సాగుతుందని ఆరోపించారు. కేసీఆర్ నమ్మినవారినే అవసరమైనప్పుడు వాడుకుని తరువాత వదిలేస్తారని, ఇదే ఆయన రాజకీయం కుదించడానికి కారణమైందన్నారు. కవిత విషయంలో కుటుంబంలో ఏదో తేడా వచ్చి ఉండొచ్చని, మళ్లీ కలవడానికి అవకాశం లేదని ఈటల స్పష్టం చేశారు. ఈటల తనను కేసీఆర్ ఎందుకు దూరం చేసుకున్నారన్న అంశంపై మాట్లాడుతూ, ఎవరో చెప్పిన మాటలపై నమ్మకంతోనే ఆయన నన్ను పక్కన పెట్టారు. ఇదే విధంగా హరీశ్ రావుతోనూ 2016 నుంచే ఇబ్బందులు నడు-స్తున్నాయని అన్నారు. హరీశ్ రావు బీజేపీతో టచ్‌లో ఉన్నారని వస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, అయన మాతో టచ్‌లో లేరని స్పష్టం చేశారు.

## బ్యారేజీల పునరుద్ధరణపై తీసుకున్న నిర్ణయాలను అమలు చేయండి

(మొదటిపేజీ తరువాయి)

దీనిపై ఇప్పటికే ఒకసారి సమావేశం నిర్వహించి, నిర్ణయాలు తీసుకున్న తర్వాత తదుపరి సమావేశంలోనూ అవే అంశాలపై మళ్లీ చర్చించాల్సి రావడం సరికాదని, ఈ పరిస్థితి మారాలని చెప్పినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. కాళేశ్వరం బ్యారేజీలు, శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ సహా పలు అంశాలపై మంత్రి సోమవారం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజినీర్ ఇన్ చీఫ్(జనరల్) అనిల్‌కుమార్, ఇతర ఈఎన్సీలు, ప్రాజెక్టుల చీఫ్ ఇంజినీర్లు పాల్గొన్నారు. ఎన్డీఎస్ఏ నివేదిక ఆధారంగా చేపట్టాల్సిన పనులపై మంత్రి చర్చించారు. దీనికోసం కమిటీ ఏర్పాటు చేయాలంటూ ప్రభుత్వానికి లేఖ రాశామని ఈఎన్సీ(జనరల్) తెలపగా.. కమిటీలో సభ్యులెవరు ఉండాలో పేర్కొనలేదని, ఎన్డీఎస్ఏ చెప్పిన అంశాలన్నింటినీ కవర్ చేసేలా ప్రతిపాదన ఏమీ రాలేదని మంత్రి చెప్పినట్లు తెలిసింది.

### సొరంగం పనులు ప్రారంభించండి

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనులను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఇంజినీర్లను మంత్రి ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని సొరంగం పునరుద్ధరణ విషయంలో కార్యాచరణపై ఆయన ఆరా తీసినట్లు తెలిసింది. డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ పద్ధతిలో(డీబీఎం) తవ్వకాలు మొదలుపెట్టాలని సూచించినట్లు సమాచారం. భూభౌతిక పరీక్షలు చేపట్టాలని, గతంలో చేసిన పరీక్షల ఫలితాలను పరిశీలించి ముందుకెళ్లాలని చెప్పినట్లు తెలిసింది. సొరంగంలో వెంటిలేషన్ సదుపా

## కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి

### అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచన

**న్యూఢిల్లీ, మే 26 :** ప్రపంచదేశాలను గడగడలాడించిన కోవిడ్మళ్లీ భారత్‌లో వ్యాపిస్తోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 1009 క్రియాశీల కేసులు నమోదు అయ్యాయి. వారం వ్యవధిలో 750 మంది కొత్తగా కరోనా సోకిందని సోమవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అయితే ఈ నేపథ్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బాహల్ కీలక సూచనలు చేశారు.కరోనా కొత్త వేరియంట్ల పట్ల ప్రజలు భయాందోళన పడాల్సిన అవసరం లేదని చెప్పిన ఆయన.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం, ఇతర ఏజెన్సీలు ప్రస్తుత పరిస్థితిని నిశితంగా పరిశీలి స్తున్నాయని తెలిపారు. తన అభిప్రాయం ప్రకారం ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. ఎవరైనా క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి సంబంధిత సమస్యలు ఉన్నవారైతే.. ఎలాంటి ఇన్‌ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిఎంఆర్ చీఫ్ సూచించారు.
క్రిమినల్‌ను పట్టుకోవడానికి వెళ్లి మృత్యువాత

## కానిస్టేబుల్‌పై దుండగుల కాల్పులు

**న్యూఢిల్లీ, మే 26 :** ఘాజీయాబాద్‌లో వాంటెడ్ క్రిమినల్‌ను పట్టుకోడానికి వెళ్లిన నోయిడా పోలీసు బృందంపై నేరస్థుడి సహచరులు కాల్పులు జరుపగా ఓ 28 ఏళ్ల కానిస్టేబుల్ చనిపోయాడు. మసూరి ప్రాంతంలోని నహల్ గ్రామంలో ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. నోయిడాలోని ఓ దోపిడి కేసులో ఖదీర్ కావలసిన నేరస్థుడు. అతడిని పట్టుకోడానికి పోలీస్ బృందం వెళ్లినప్పుడు ఈ ఘటన జరిగింది. తలకు తుపాకీ గాయం కావడంతో కానిస్టేబుల్ సౌరభ్ కుమార్ దేశ్‌వాల్‌ను యశోద ఆసుపత్రికి తరలించగా, ఆయన అప్పటికే చనిపోయాడని డాక్టర్లు తెలిపారు. కానిస్టేబుల్ మృతి పోలీస్ శాఖకు తీరని లోటని గౌతం బుద్ధా నగర్ కమిషనరేట్ ప్రతినిధి తెలిపారు. ఈ ఘటనలో సబ్‌ఇన్‌స్పెక్టర్లు సచిన్ రాథి, ఉదిత్ సింగ్, సుమిత్, నిఖిల్ కూడా గాయపడ్డారు. ఇదిలావుండగా గౌతం బుద్ధ నగర్ కమిషనర్ లక్ష్మీ సింగ్ తన జీతం నుంచి లక్ష రూపాయలను దేశ్‌వాల్ కుటు-ంబసభ్యులకు ప్రకటించారు. అంతేకాక జిల్లాలోని ప్రతి పోలీస్ తన జీతం నుంచి కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తారని కూడా తెలిపారు. కాగా గందరగోళం పరిస్థితిలో ఖదీర్ తప్పించుకున్నాడు, అయితే అతడిని తర్వాత మళ్లీ పట్టు-కున్నారు. ఇప్పుడు కస్టడీలోనే ఉన్నాడు. అతడిపై 16 క్రిమినల్ కేసులు ఉన్నాయి. పోలీసులపై దాడిచేసిన ఖదీర్ సోదరుడు ఆదిల్, ఇంకా దాడిలో పాల్గొన్న ఇతరుల కోసం పోలీసులు వెతుకుతున్నారు.

## రాజస్థాన్ కోటలో మరో విద్యార్థి ఆత్మహత్య

**జయపుర, మే 26 :** పోటీ పరీక్షల శిక్షణకు ప్రసిద్ధి చెందిన రాజస్థాన్ లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా నీట్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న 18 ఏళ్ల విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. 2025లో ఇది 15 వ ఘటన కాగా, ఈ నెలలోనే రెండో ఆత్మహత్య. పోలీసుల కథనం ప్రకారం , జమ్ముకశ్మీర్‌కు చెందిన 18 ఏళ్ల విద్యార్థిని జీషాన్ నెల క్రితం కోటాకు వచ్చి.. ప్రతాప్ చౌరాహా ప్రాంతంలో పేయింగ్‌గెస్ట్‌గా ఉంటూ నీట్‌కు సిద్ధమవుతోంది. ఆదివారం సాయంత్రం ఆమె తన కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడింది. తరువాత వారు తిరిగి ఎన్నిసార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందించక పోవడంతో విద్యార్థి స్నేహితురాలికి కాల్ చేశారు. ఆమె జీషాన్ గది వద్దకు వెళ్లగా లోపలి నుంచి గడియ వేసి ఉండడంతో ... ఇతరుల సాయంతో తలుపులు పగులగొట్టారు. అక్కడ ఆ విద్యార్థిని ఉరి వేసుకొని ఉండడంతోవెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆమె అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన మరో నీట్ అభ్యర్థి మే 3 న తన గదిలో ఆత్మహత్య చేసుకుంది. ఇటీవల విద్యార్థుల బలవన్మరణాల కేసుపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు కోటా లోని పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అక్కడే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది. ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదని న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీం కోర్టు.. రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందంటూ నిలదీసింది. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది.

## పాక్‌కు గూఢర్యం చేస్తున్న సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి

### ఉద్యోగి మోతీరామ్‌ను అరెస్ట్ చేసిన ఎన్ఐఎ

**న్యూఢిల్లీ, మే 26 :** పాకిస్థాన్‌కి గూఢచర్యం చేస్తున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్ తర్వాత కేంద్రం అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా పాకిస్థాన్ కోసం పని చేస్తున్న వ్యక్తులను జల్లెడ వేసి పట్టుకొనే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో ఇప్పటికే పలువురు అనుమానితుల్ని అరెస్ట్ చేశారు. తాజాగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) ఉద్యోగి మోతీరామ్ జాట్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ అధికారులు అరెస్ట్ చేశారు. పాక్ ఇం-టె-లిజెన్స్ అధికారులకు మోతీరామ్ సున్నిత సమాచారం అందిస్తున్నట్లు గుర్తించారు. 2023 నుంచి పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి మోతీరామ్ టచ్‌లో ఉన్నట్లు బయటపడింది. అనంతరం అతడిని ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతనికి జూన్ 6వ తేదీ వరకూ ఎన్ఐఎ కస్టడీలో ఉండాలని ఆదేశించింది. మోతీరామ్‌పై వచ్చిన ఆరోపణలు దేశ భద్రతకు పెను ముప్పుగా మారే అవకాశం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అతను పాకిస్థాన్‌కు ఏ విధమైన రహస్యాలు అందించాడో విచారణలో వెలికి తీయాలని పేర్కొంది. మోతిపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం సెక్షన్ 15, సెక్షన్ 16, సెక్షన్ 18 కింద కేసులు నమోదు చేశారు.

# 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

- కాంగ్రెస్ వస్తే కరెంట్ కేసీఆర్ ఉండదన్నారు
- మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్, మే 26 :** కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటుంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

## అందాల పోటీలకు 200 కోట్లు

- రైతన్నలకు మాత్రం మొండిచేయి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు



**సిద్దిపేట, మే 26 :** అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ- కోసం రూ.4 వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టు-కుని గుర్తించుకుంటు-న్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు- పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

## తెలుగు వర్సిటీ కోర్సులకు అడ్మిషన్లు

**నోటిఫికేషన్ విడుదల చేసిన వర్సిటీ**

**హైదరాబాద్, మే 26 :** సురవరరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ- 2025 సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్స్ నోటిఫికేషన్ విడుదలైంది. వివిధ రెగ్యులర్ కోర్సుల వివరాలతో ఎంట్రెన్స్ నోటిఫికేషన్ ను సోమవారం రిలీజ్ చేశారు. హైదరాబాద్, వరంగల్ ప్రాంగణాల్లో శిల్పం - చిత్రలేఖనం, డిజైన్, సంగీతం, రంగస్థలం , శాస్త్రీయ నృత్యం (కూచిపూడి, ఆంధ్రనాట్యం), జానపదం, తెలుగు, చరిత్ర-పర్యాటకం, భాషాశాస్త్రం, జ్యోతిష్యం, యోగా కోర్సులకు ప్రవేశ ప్రకటన జారీ చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు సాధారణ రుసుముతో జూన్ 24 వరకు ఆన్ లైన్ లో అలపై చేసుకోవచ్చు. ఒక వేళ గడువులోపు పూర్తి చేయని వారు ఆసల్య రుసుముతో జూన్ 30 వరకు అ÷-లపై చేసుకోవచ్చునని అధికారులు సూచించారు. తెలుగు యూనివర్సిటీ అందిస్తున్న వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందాలంటే అభ్యర్థులు ఏదేని డిగ్రీ, ఎంఏ, పి.జి.డిఏ లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ ప్రోగ్రాం కోర్సుల అర్హత కలిగి ఉండాలి. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చారు.

## సిరిసిల్లలో కాంగ్రెస్, భారాస నేతల ఘర్షణ

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం ఫొటో పెట్టేందుకు కాంగ్రెస్ నాయకుల యత్నం
- అడ్డుకున్న భారాస నాయకులు.. తోపులాట



**సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట కాంగ్రెస్, భారాస నాయకుల ఘర్షణతో ఉద్రిక్తత నెలకొంది. సిరిసిల్ల నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీల్లో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫొటో లేకపోవడంపై ఇటీవల భారాస నాయకులు పలు మండలాల్లో అధికారులను ప్రశ్నించారు. ఈ అంశంపై కాంగ్రెస్, భారాస నాయకుల మధ్య సామాజిక మాధ్యమాల్లో మాటలయుద్ధం నడుస్తోంది. ఈ క్రమంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ తల్లి ఫొటోలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసేందుకు రాగా.. వారిని భారాస నాయకులు అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య తోపులాటతో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. పట్టణ సీఐ కృష్ణ నేతృత్వంలో పోలీసులు ఇరువర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. తోపులాటలో సీఐకి స్వల్ప గాయమైంది. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు లాఠీలు ఝుళిపించారు. తమపై పోలీసులు కావాలనే లాఠీఛార్జి చేశారని ఆరోపిస్తూ క్యాంపు కార్యాలయం ఎదుట భారాస నాయకులు ఆందోళనకు దిగారు. భారాస నాయకులను తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ కు, కాంగ్రెస్ నాయకులను సిరిసిల్ల స్టేషన్‌కు పోలీసులు తరలించారు. తమ నాయకులపై పోలీసుల లాఠీఛార్జి హేయమైన చర్య అని కరీంనగర్ మాజీ ఎంపీ, భారాస నేత వినోద్‌కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు కావాలనే గొడవకు దిగుతున్నారని విమర్శించారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ పాలకులు దాడులను ప్రోత్సహిస్తున్నారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆరోపించారు.

### పోలీసులను అడ్డుపెట్టుకొని నియంత పాలన

**మాజీ మంత్రి వేముల**

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని నియంత పాలన చేస్తోందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి హేయమైన చర్య అని ఆయన సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. "కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడితే.. అడ్డుకున్న భారాస కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జి చేయడం దారుణం. ప్రజల నుంచి భారాసకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక.. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర రాజకీయాలకు తెరలేపింది. పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడటమే ప్రజాపాలనా? భారాస ప్రభుత్వ హయాంలో ఏనాడైనా కాంగ్రెస్ ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల్లో అప్పటి సీఎం కేసీఆర్ ఫొటో పెట్టుకున్నారా? మరి మా ఎమ్మెల్యేలు రేవంత్‌రెడ్డి ఫొటోలు ఎందుకు పెట్టాలి? భారాస శ్రేణులపై దాడులకు పాల్పడితే సహించేది లేదు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి శాశ్వత విరామం ప్రకటించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి" అని ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## మంత్రి పదవి ఇస్తానంటే బిజెపిలోకి జంప్

- కూతురు కావ్యతో సహా కడియం దూకేస్తారు
- మాజీ మంత్రి తాటికొండ రాజయ్య వ్యాఖ్య



**జనగామ, మే 26 :** కేంద్ర మంత్రి పదవి వస్తుందంటే వెన్నుపోటు పొడిచే అలవాటు ఉన్న కడియం శ్రీహరి తన కూతురు కావ్యతో సహా ఆయన మళ్లీ కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచి బీజేపీలో చేరడం ఖాయమని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆరోపించారు. లింగాల గణపురం లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓ పక్క అప్పు పుట్టడం లేదని, తనను చెప్పులు ఎత్తుకెళ్లే దొంగలా కేంద్రం చూస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటిస్తుంటే.. ఇక్కడ కడియం శ్రీహరి మాత్రం నియోజకవర్గానికి రూ.కోట్లాది తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నానని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారన్నారు. రాజకీయంగా భిక్ష పెట్టిన ఎన్‌టీ-ఆర్‌ను వెన్నుపోటు- పొడిచి చంద్రబాబు చంకన చేరాడని, ఆ సమయంలో రామారావుపై చెప్పులు విసిరిన ఘనుడు కడియం అని అన్నారు. ఆ తర్వాత మంత్రి పదవులు ఇచ్చిన చంద్రబాబును కాదని ద్రోహం చేసి బీఆర్ఎస్లో చేరాడని పేర్కొన్నారు. ఇక్కడ కూడా కేసీఆర్ ఎంపీగా, ఎమ్మెల్సీగా, డిప్యూటీ- సీఎంగా కూతురుకు ఎంపీ టికెట్ ఇచ్చిన తర్వాత కాంగ్రెస్కు రూ.200 కోట్లకు అమ్ముడుపోయి కేసీఆర్‌కు కడియం ద్రోహం చేశాడని మండిపడ్డారు.



## గోదావరిలో 8 మంది యువకుల గల్లంతు

**ఒకరిని రక్షించబోయి మరొకరు.. నదిలో కొట్టుకుపోయిన వైనం**

**కాకినాడ :** గోదావరిలో ఎనిమిది మంది యువకులు గల్లంతైన విషాద ఘటన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సోమవారం చోటు చేసుకొంది. ఒకరిని రక్షించబోయి మరొకరు వెళ్లి నదిలో కొట్టుకుపోయారు. కె.గంగవరం మండలం శేరులంకకు చెందిన పొలిశెట్టి అభిషేక్ తన ఇంట్లో జరిగిన వేడుకకు స్నేహితులను ఆహ్వానించాడు. కాకినాడ, రామచంద్రపురం, మండపేట ప్రాంతాలకు చెందిన యువకులు హాజరయ్యారు. మధ్యాహ్న భోజనాల తర్వాత ముమ్మిడివరం మండలం కమినిలంక సమీపంలోని గౌతమి గోదావరి తీరానికి వెళ్లారు. 11 మంది యువకులు గోదావరిలో స్నానానికి దిగారు. తొలుత ప్రమాదవశాత్తూ ఇద్దరు యువకులు కొట్టుకుపోతుంటే మరో ముగ్గురు కాపాడేందుకు ప్రయత్నించారు. వాళ్లూ కొట్టుకుపోతుండగా.. మరో ఇద్దరు.. తర్వాత ఇంకొకరు రక్షించడానికి వెళ్లారు. ఇలా ఎనిమిది మంది నదిలో గల్లంతయ్యారు. ముగ్గురు ప్రాణాలతో బయటపడ్డారు. వరద ప్రవాహం తక్కువగా ఉందని భావించి లోపలికి వెళ్లినా.. ఒక్కసారిగా నదిలో చిక్కుకొని ఉండొచ్చని తెలిసింది. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మత్స్యకారులతో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ కృష్ణారావు, ఆర్డీవో మాధవి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గజ ఈతగాళ్లు, ఎస్డీఆర్ఎఫ్ బలగాలను రప్పించే ఏర్పాట్లు చేశారు. చీకటి పడటంతో గాలింపు కష్టతరంగా మారింది.

**గల్లంతైన వారిలో సోదరులు**

గల్లంతైన వారిలో సబ్బిత క్రాంతి కిరణ్(19), సబ్బిత పాల్ అభిషేక్(18), తాటిపూడి నితీష్(18), ఏలుమర్తి సాయి (18), రోహిత్(18), ఎలిపే మహేష్(14), వడ్డి మహేష్ (15), వడ్డి రాజేష్(15) ఉన్నారు. వీరిలో క్రాంతి కిరణ్, పాల్ అభిషేక్.. మహేష్, రాజేష్ అన్నదమ్ములు. క్రాంతి కిరణ్, పాల్ అభిషేక్ కాకినాడలోని జగన్నాథపురం సమీ పంలోని గోలీలపేటకు చెందిన పాస్టర్ రమేష్‌బాబు కుమారులు.

**కలెక్టర్‌తో మాట్లాడిన సీఎం, డిప్యూటీ సీఎం**

గోదావరిలో యువకుల గల్లంతుపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కలెక్టర్ మహేష్‌కుమార్‌తో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. యువకుల ఆచూకీ కనిపెట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఘటనపై మంత్రులు కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్ విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో.. నీటి వనరులున్న అన్ని ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### అమెరికాలో ప్రభాకర్‌రావుకు చుక్కెదురు

**హైదరాబద్, మే 26 :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అమెరికాలో చుక్కెదురైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారైన ప్రభాకర్ రావు అమెరికాలో ఉంటున్న సంగతి తెలిసిందే. దీంతో అతన్ని ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర సహకారం తీసుకున్న రాష్ట్ర పోలీసులు.. ప్రభాకర్ రావును రప్పించేందుకు ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు అమెరికా కోర్టును ఆశ్రయించాడు. రాజకీయ కక్షలో భాగంగా తనపై కేసులు పెట్టారని.. కాబట్టి, తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఇప్పటికే జూన్ 20లోగా కోర్టులో హాజరు కావాలంటూ ప్రభాకర్ రావుకు నోటీసులు జారీ చేసింది.

### ఒంటరి మహిళ దారుణ హత్య

**సంగారెడ్డి, మే 26 :** సంగారెడ్డిలో దారుణ సంఘటన చోటు-చేసుకుంది. ఓ మహిళను దుండగులు దారుణంగా హత్య చేశారు. జిల్లాలోని న్యాల్‌కల్ మండలం రుక్మాపూర్‌లో నివసిస్తున్న రాణి(48) అనే ఒంటరి మహిళపై కొందరు దుండగులు దాడి చేశారు. ఆమెను సీసాతో పొడిచి చంపారు. అనంతరం ఆమె మీదున్న బంగారం, ఇంట్లోని నగదును తీసుకుని పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా

**ఐదురోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు రాక**



**హైదరాబాద్, మే 26 :** హైదరాబాద్ కు చిహ్నంగా నిలిచే చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్ లు ముగ్దులయ్యారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో5 రోజుల పర్యటన లో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పచ్చిమ ఆఫ్రికన్ దేశాల కంటెంట్ క్రియేటర్లు ఆదివారం హైదరాబాద్ కు వచ్చారు. పర్యటనలో భాగంగా సోమవారం హైదరాబాద్ లోని చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, గోల్కొండ కోటలను సందర్శించారు. ప్రొఫెసర్ సాయి గైడ్ గా వ్యవహరించారు. చార్మినార్‌లోకి వెళ్లి గంటకు పైగా ఉన్నారు. మొదటి అంతస్తు నుండి చార్మినార్, నగర అందాలను వీక్షించడంతో పాటు- నిర్మాణ నేపథ్యం తదితర అంశాలను తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తమ కెమెరాల్లో చార్మినార్ అందాలను నిక్షిప్తం చేశారు. అనంతరం సాలార్ జంగ్ మ్యూజియం ను సందర్శించారు. సాలార్జంగ్ తరాలకు చెందిన వస్తువులు, సేకరణలైన ఫర్నిచర్, శిల్పాలు, చిత్రలేఖనాలు, లిఖితప్రతులు, పింగాణి వస్తువులు, వస్త్రాలు, గడియారాలు, ఏనుగు దంతాల కళాకృతులు లోహపు వస్తువులతో పాటు- మ్యూజియంలో భారతీయ కళలు, యూరోపియన్ పెయింటింగ్స్, మిడిల్ ఈస్టర్న్ పురాతన వస్తువులు, ఓరియంటల్ కళాఖండా లు వంటి వస్తువులను ఆసక్తిగా తిలకించారు. మనిషి బొమ్మ వచ్చి గంటలు మోగించే మ్యూజికల్ క్లాక్‌ను స్వయంగా వీక్షించి అబ్బుర పడ్డారు. చివరగా చారిత్రాత్మక గోల్కొండ కోట ను సందర్శించారు. చిరుజల్లులు కురుస్తున్న గంటన్నరకు పైగా గోల్కొండ కోట అందాలను వీక్షించారు. ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్‌ల హైదరాబాద్ పర్యటన కార్యక్రమా లను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది. యోవానీ నాయుడు అనే యువతి కంటెంట్ క్రియేటర్ గా దక్షిణాఫ్రికా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారతదేశ పర్యటన లో భాగంగా హైదరాబాద్ వచ్చారు. పేరులోనే కాదు... ముఖ కవళికల్లో అచ్చు తెలుగుదనం, భారతీయత ఉట్టిపడు తుంది. యువతి తండ్రి తెలుగు వ్యక్తి కాగా తల్లి తమిళనాడు. వారి పూర్వీకులు శతాబ్దాల క్రితం దక్షిణాఫ్రికా వలస వెళ్ళారు. తాను ఆరో తరానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. తెలుగు, తమిళనాడు భాషలు రాకున్నా సంస్కృతి, సంప్రదాలయకు దూరం కాలేదు. కట్టు బొట్టు, సంప్రదాయ దుస్తుల్లో ఉంటూ .... స్థానిక భారతీయ రాలు లాగే కనిపిస్తుంది. వెస్టర్న్ ట్రెడిషన్ సంగీతాన్ని మేళవిస్తూ మ్యూజిక్, కల్చర్, లాంగ్వేజ్ ను ప్రమోటింగ్ చేస్తుంది. భౌతికంగా భారత్ కు దూరమైన మానసికంగా ఎప్పటికీ దగ్గరగానే ఉన్నామని చెబుతుంది. తల్లిదండ్రుల ప్రోత్సహం తో 5 సంవత్సరాల నుంచే తనకు సంగీతంపై మక్కువ కలిగిందన్నారు. శ్రేయా ఘోషల్, చిత్ర, అనిరుధ్, రహమాన్ లు తనకు ఇష్టమన్నారు. తెలుగు పాటలు చక్కగా పాడే యోవానీ నాయుడు ..టాలీవుడ్, కోలి వుడ్ లకు గ్రేట్ ఫ్యాన్ అంటూ దక్షిణాఫ్రికా కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు.

## 2 నుంచి స్లాట్ బుకింగ్ విధానం

- వీలైనంత త్వరగా ఆధార్ -ఈ సంతకం అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**హైదరాబాద్, మే 26 :** అవినీతిరహితంగా, పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో ఆధార్ -ఈ సంతకం కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఆధార్-ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో స్టాంప్స్,రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి స్లాట్ బుకింగ్ విధానం, పని భారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌తోపాటు- రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్ ఆర్ వోలను నియమించారు. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలన్నారు.

www.rajamudranews.com
అక్షర రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

# ధాన్యం కొనుగోళ్లు మిథ్య!



తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల ధాన్యం తడిసి ముద్దయింది. అనేక ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా తడిసి ముద్దవ్వడంతో ఇప్పుడు కొనుగోళ్లకు మళ్లీ ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏటా ఇదే పరిస్థితి ఉంటోంది. శాశ్వతంగా ధాన్యం సేకరించే విధానం అమలుకావడం లేదు. పండించిన పంటలు అమ్ముకోవడం కూడా గగనంగా మారుతోంది.ప్రభుత్వాలు నతుల చెప్పడమే తప్ప రైతులకు అండగా నిలవడం లేదు. ఇక మద్దతు ధరల మాట సరేసరి. ఇదే అదనుగా దళారుల మోసాలకు రైతులు చిత్తవు తున్నారు. పండించిన పంటలను మద్దతు ధరలకు గ్యారెంటీగా కొనుగోలు చేస్తారన్న గ్యారెంటీ లేదు. సీజన్ వచ్చి దాదాపు నెల రోజులుకావస్తున్నా కొనుగోళ్ల పంచాయితీ జరుగుతోందే తప్ప ధాన్య కాంటాల కెక్కడం లేద. రకరకాల కారణాలతో కొర్రీలుపెడుతున్న మార్కెట్ అధికారులు, తడిసిన ధాన్యం వైపు చూడడం లేదు. కనీసం ధాన్యం తేమగా ఉన్నా తీసుకోవడం లేదు. వాతావరణంలో మార్పులతో ధాన్యం తేమ ఎక్కుతోంది. పొడి ధాన్యం కోసం ఆరబోస్తే తడిసిపోయింది. పలుచోట్ల ధాన్యం కొట్టుకు పోయి. నానా రకాలుగా తంటాలు పడుతున్నరైతులను ఆదుకునేలా కార్యాచరణ చేయకుండా నేతలు రాజకీయాలు చేస్తున్నారు. కొనుగోళ్లలో ఆలస్యం చేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ ధాన్యం తడిసిపోయిందని వారు ఆరోపిస్తున్నారు.దీనికితోడు రుతుపవనాలు ముందే పలకరించడంతో వాతావరణం చల్లబడింది. ధాన్యంలో తేమకు కారణం అవుతోంది. అక్కడక్కడా వర్షాలు కూడా ధాన్యం తడవడానికి కారణమయ్యింది. దీనికితోడు సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదు. అందువల్లే ఈ దుస్థితి ఏర్పడింది. తమకు న్యాయం చేయాలంటూ రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం ఇచ్చుకోవాలి. పరస్పర విమర్శలు,ఆందోళనలతో రైతులను మోసం చేసే యత్నాలను కట్టిపెట్టాలి. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగిందని సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల నీతి ఆయోగ్ సమావేశలోనూ ప్రకటించారు. వరిధాన్యం ఉత్పత్తితో దేశానికే ధాన్యాగారంగా మారింది. ఆహారపంటల ఉత్పత్తిలో దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ నిలిచిందని కేంద్రం కూడా ఒప్పుకుంది. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తిలో రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వాలు ఏనాడూ గుర్తించడం లేదు. ఇకపోతే స్థాయికి మించి ఉత్పత్తి జరిగినప్పుడు వాటినేం చేయాలన్నది కేంద్రమే ఆలోచించాలి. వరిధాన్యాన్నే తీసుకుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లోనే బియ్యాన్ని ఆహారంగా ఎక్కువగా తీసుకుంటారు. ఉత్తర భారతంలో గోధుమ ప్రధాన ఆహారం. దేశీయ అవసరాలకు మించి వరిధాన్యం ఉత్పత్తి అయినప్పుడు ఆ ధాన్యాన్ని ఎగుమతి చేయటం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి.

అనేక దేశాలు అన్నం కోసం అల్లాడుతున్నాయి. మనదేశంలో కూడా చాలామందికి నేటికీ తిండిగింజలకు నోచుకోవడం లేదు. వరిధాన్యం ఉపయోగించుకునేందుకు వ్యవసాయా ధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. ఇవేవీ చేయకుండానే ఇప్పటికే నిల్వలు పేరుకుపోయాయని, అవసరాని కన్నా ఉత్పత్తి ఎక్కువ ఉంటే తామేమీ చేయలేమని చేతులెత్తేయటం బాధ్యతారాహిత్యమే కాగలదు. ధాన్యం సేకరణలో విస్పష్ట విదానం ఉండాలి. తెలంగాణ, ఇప్పుడిప్పుడే కష్టాల నుంచి గ్టటెక్కుతున్నది. గతంలో 40 లక్షల ఎకరాలకు మించని సాగు భూమి, నేడు కోటి 20 లక్షల ఎకరాలకు చేరుకున్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ప్రధాన పంట అయిన వరి దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చింది. రాష్ట్ర అవసరాలనే తీసుకుంటే ఒక పంటలో వచ్చే ధాన్యమే సరిపోతుంది. మిగతా ధాన్యాన్ని కొనాల్సిన బాధ్యత కేంద్రానిదే కాగలదు. ధాన్యం కొనుగోళ్లలో ఉన్న తిరకాసును పక్కన పెట్టాలి. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు తీవ్ర ఘర్షణపూరితంగా మారకుండా చూసుకోవాలి. ఎపిలోనూ ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులైనా లారీలు రావడం లేదనే సాకుతో కాంటా వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ యాసంగి సీజన్లో ప్రభుత్వం మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది.

అయితే ఏ ఒక్క కేంద్రంలోనూ కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో రైతులు రోజుల తరబడి అక్కడే పడిగాపులుకాస్తున్నారు. సరిపడా గన్నీ బ్యాగులు లేవని, కొనుగోలు చేసిన ధాన్యం లోడింగ్ కోసం లారీలు రావడం లేదని నిర్వాహకులు సాకులు చెప్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పక్షపాతం చూపిస్తూ.. నిర్వాహకులు తమకు అనుకూలంగా ఉన్న వారి ధాన్యం ముందుగా కాంటా వేసి.. మిగతా వారిని పట్టించుకోవడం లేదని,పైగా తేమశాతం పేరుతో సాకులు చెప్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరుతున్నారు. నిజానికి ఏటా కనిపించే సమస్యలే. కానీ పక్కాగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. మిల్లర్లు, దళారులు,ప్రభుత్వ అధికారులు అందరూ రైతు దోపిడీలో భాగస్వాములే కావడం దారుణం.

# చురుకుగా నైరుతి రుతుపవనాలు



**హైదరాబాద్, మే 26 :** నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. ప్రస్తుతం రుతుపవనాలు లక్షద్వీప్, కేరళ రాష్ట్రంలో పూర్తిగా.. కర్ణాటక, తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. వచ్చే రెండ్రోజుల్లో మధ్య అరేబియన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, గోవా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దక్షిణ కొంకణ్ తీరంలో రత్నగిరి, దాపోలి మధ్యలో వాయుగుండం తీరం దాటే అవకాశముస్నట్టు పేర్కొన్నది. ఈనెల 27న పశ్చిమ మధ్య, సమీప ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముస్నట్టు వివరించింది. దీంతో రెండ్రోజులపాటు- రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అకక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30నుంచి 40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసినట్టు పేర్కొన్నది. సోమ, మంగళవారాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురవడంతోపాటు, పలు ప్రాంతాల్లో పిడుగులు పడేఅవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు అరేబియా సముద్రంలోని వాయుగుండం, ఉత్తర బంగాళాఖాతం లో ఏర్పడే అల్పపీడనం ప్రభావంతో ఏపీలో మూడ్రోజులు భారీ వర్షాలతోపాటు-, సముద్ర తీరం వెంబడి గంటకు 40-50కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కాగా ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో అత్యధికంగా 12.52సెం.మీ వర్షపాతం నమోదైంది.

# కవిత లేఖ ఎఫెక్ట్

## బిజెపిపై విమర్శలకు దిగిన కెటిఆర్

## చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రాయలపై పోస్ట్



**హైదరాబాద్, మే 26 :** బీజేపీని ఎందుకు విమర్శించటం లేదని పార్టీ మహిళా నేత.. మరో పక్క సొంత చెల్లెలైన కల్వకుంట్ల కవిత లేఖాస్త్రం సంధించడంతో ..దాని ప్రభావమో ఏమో కానీ... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం బీజేపీని టార్గెట్ చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రయం వీడియోలు పెట్టి సోషల్ మీడియాలో సెటైర్లు వేశారు. హైదరాబాద్‌లో రూ.430 కోట్లు- ఖర్చు పెట్టి కట్టిన చర్లపల్లి రైల్వే స్టేషన్ అయినా, లేదా ఢిల్లీ విమానాశ్రయం పైకప్పులైనా, బిజెపి మార్క్ చాటిచెప్పటానికి ఒక సాధారణ వర్షం సరిపోతుంది. అంటూ ఎద్దేవా చేశారు. గతేడాది ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో ఊడిపోయిన పైకప్పు ఇదే కాదా? అంటూ అప్పటి వీడియో పోస్ట్ చేసిన కేటీఆర్.. చర్లపల్లి రైల్వే స్టేషన్లో పై కప్పు రేకులు ఊడిపడుతున్న వీడియో కూడా జతచేసి కామెంట్ చేశారు. వీటన్నింటినీ కూల్చివేసేందుకు ఒకే ఒక వర్షం పట్టిందన్నారు. వాళ్లు సరిగ్గా పైకప్పును కూడా నిర్మించలేకపోవడం విచారకరం. కానీ.. కాళేశ్వరం గురించి కామెంట్లు- చేయాలనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. బిజెపి ప్రవేశపెట్టిన షేప్‌షిఫ్టర్ పైకప్పుల అద్భుతమైన కొత్త మోడల్‌ను ఏ ఏజెన్సీ నిర్వహిస్తోందనని నేను ఆశ్చర్యపోతున్నాను?! అంటూ కామెంట్ చేశారు కేటీఆర్. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

- ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**న్యూఢిల్లీ, మే 26 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయుంపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. లక్షల సంఖ్యలో పెద్ద ఓబీసీ ర్యాలీని కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

- అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు
- సచివాలయంలో ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క బేటీ



**హైదరాబాద్, మే 26 :** ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు- ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లు-గా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయ పూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది.. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు.. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు.. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

# ముగిసిన కాళేశ్వరం పుష్కరాలు

## చివరిరోజు భారీగా తరలివచ్చిన భక్తులు



**కాళేశ్వరం, మే 26 :** కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. సోమవారంతో పుష్కరాలు ముగియనున్నాయి. దీంతో చివరి రోజైన సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. పవిత్ర త్రివేణి సంగమంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. ముగింపు వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు. తెలంగాణలో సరస్వతి నది పుష్కరాలు మే 15న ప్రారంభమైన సంగతి తెలిసిందే. కాళేశ్వరంలో ఆధ్యాత్మికతతో శోభిల్లిన సరస్వతి పుష్కరాలు నేటితో ముగియనున్నాయి. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు కలిసి త్రిగుణాత్మక నదుల సాన్నిధ్యంలో స్నానం చేసి పుణ్యఫలాన్ని అందుకుంటు-న్నారు. తీరం వెంట సైకత లింగాలను ఏర్పాటు చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అలాగే, పితృదేవతలకు శ్రాద్ధకర్మలతో తీరాన్ని పరిపూర్ణంగా అలాగే పుష్కరాల ముగింపు సందర్భంగా పూజారులు చండీ హోమాన్ని నిర్వహించనున్నారు. చివరి రోజు కావడంతో అధికారులు భారీగా భక్తుల రాకను ఊహించి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సరస్వతీ మాత, శుభానందదేవి అమ్మవారుల దర్శనార్థం లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఒకవైపు భక్తి భావన, మరోవైపు భక్తుల ఉత్సాహంతో కాళేశ్వరం పుష్కర క్షేత్రంగా ప్రకాశించింది.

## గాజాపై మరోమారు

# వైమానిక దాడి

## పాఠశాలపై దాడిలో 40మంది మృత్యువాత

**న్యూఢిల్లీ, మే 26 :** గాజాలో తాజాగా జరిగిన ఇజ్రాయెల్ వైమానిక దాడులు మరోసారి అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఒక పాఠశాలపై జరిగిన ఈ దాడి కారణంగా 40 మంది మరణించారు. ఈ దాడి గాజా నగరంలోని ఒక పాఠశాలపై జరిగింది. ఇక్కడ పలు కుటుంబాలు ఆశ్రయం పొందుతున్నాయి. ఇజ్రాయెల్ సైన్యం ఈ పాఠశాలలో హమాస్ కమాండ్ సెంటర్ ఉందని పేర్కొంది. అయితే ఈ వాదనపై స్థానికులు, అంతర్జాతీయ సంస్థలు సందేహం వ్యక్తం చేశాయి. ఈ దాడిలో మరణించిన వారిలో పిల్లలు, మహిళలు కూడా ఉన్నారని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ దాడి గాజాలోని ఒక రద్దీ ప్రాంతంలో జరిగింది. అక్కడ పాఠశాలలు తరచూ ఆశ్రయ కేంద్రాలుగా ఉన్నాయి. స్థానిక ఆసుపత్రుల నివేదికల ప్రకారం, ఈ దాడిలో 40 మంది మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికులలో భయాందోళనలను రేకెత్తించింది. ఎందుకంటే పాఠశాలలు సాధారణంగా సురక్షిత ప్రాంతాలుగా పరిగణించబడతాయి. ఈ దాడి అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించినట్లు- విమర్శలు వస్తున్నాయి. ఎందుకంటే సామాన్య పౌరులు, ముఖ్యంగా పిల్లలు ఈ హింసలో బాధితులయ్యారు. ఈ ఘటన గాజాలోని జన జీవనాన్ని మరింత దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇది మానవ హక్కులు, అంతర్జాతీయ చట్టాలపై మరోసారి ప్రశ్నలను లేవనెత్తింది. గాజా స్ట్రిప్, దశాబ్దాలుగా ఇజ్రాయెల్-పాలస్తీనా ఘర్షణకు కేంద్ర బిందువుగా మారిపోయింది. హమాస్, గాజాను నియంత్రించే సైనిక సంస్థ ఇజ్రాయెల్‌తో దీర్ఘకాల విభేదాలను కలిగి ఉంది. ఈ విభేదాలు తరచూ హింసాత్మక ఘర్షణలకు దారితీస్తున్నాయి. ఇందులో ఇజ్రాయెల్ వైమానిక దాడులు, హమాస్ రాకెట్ దాడులు ప్రధానమైనవి. తాజా దాడులు ఒక స్థానిక పాఠశాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఈ ఘర్షణ మరోసారి హాట్ టాపిక్‌గా మారిపోయింది. ఐక్యరాష్ట్ర సమితిసహా ఇతర మానవ హక్కుల సంస్థలు ఈ దాడిని ఖండించి, దీనిపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశాయి. ఈ సమయంలో అనేక మంది సోషల్ మీడియా వేదికగా దాడి చిత్రాలను పంచుకుంటు-న్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య ఘర్షణ దశాబ్దాలుగా కొనసాగుతోంది. గాజా స్ట్రిప్, హమాస్ నియంత్రణలో ఉన్న ప్రాంతం కాగా, ఇజ్రాయెల్ భద్రతా దళాలకు, హమాస్ మధ్య తరచూ ఘర్షణ కేంద్రంగా మారింది. తాజా దాడులు హమాస్ నుంచి ఇజ్రాయెల్ ప్రతిస్పందనగా నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ దాడి గాజా ప్రజల జీవన పరిస్థితులపై మరింత ప్రభావం చూపించింది.

## బంగ్లాను అమెరికాకు

# అమ్మే యత్నాలు

## యూనస్ ప్రభుత్వంపై షేక్ హసీనా మండిపాటు

**న్యూఢిల్లీ, మే 26 :** మహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలోని తాత్కాలిక ప్రభుత్వం దేశాన్ని అమెరికాకు అమ్మేస్తున్నారని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్రంగా విమర్శించారు. తన అవామీలీగ్ పార్టీని యూనస్ సర్కార్ నిషేధం విధించడాన్ని ఆమె ఖండించారు. అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. తన పార్టీ ఫేస్ బుక్ ఖాతాలో షేక్ హసీనా ఆడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. యూనస్ తీవ్రవాద గ్రూప్ ల సాయంతో బంగ్లాదేశ్ ప్రభుత్వంపై అధిపత్యాన్ని చేజిక్కించుకున్నారని ఆమె విమర్శించారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉద్యమం ఉధృతంగా మారడంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి, బంగ్లాదేశ్ నుంచి పరారైన తర్వాత 2024 ఆగస్టు 7న మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి తాత్కాలిక నాయకుడుగా నియమితులయ్యారు. డిసెంబర్ లోగా బంగ్లాదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ హెచ్చరించిన నేపథ్యంలో యూనస్ రాజీనామా చేస్తానని బెదిరించినట్లు- వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో షేక్ హసీనా ఈ విమర్శలు చేశారు. తన ప్రభుత్వంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన యూనస్ తన ప్రభుత్వం తీవ్రంగా కంట్రోల్ చేసిన టెర్రరిస్ట్ లకే ప్రభుత్వ పగ్గాలు అప్పగించారని ఆమె విమర్శించారు. సెయింట్ మార్టిన్స్ ద్వీపం కోసం అమెరికా చేసిన డిమాండ్ ను బంగ్లా తొలి ప్రధాని ఆమె తండ్రి ముజిబుర్ రహ్మాన్ అంగీకరించలేదని, దానికోసమే ఆయన తన ప్రాణాలు అర్పించారని, అలాగే తాను అధికారంలో ఉన్నంతకాలం దేశాన్ని అమ్మాలని తాను ఎన్నడూ అనుకోలేదని షేక్ హసీనా వివరించారు.

# నేడు శ్రీ పాతాల త్రికోణ మహా సుందరి ఆలయంలో శ్రీ భైరవి మహా హెూమం

**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్ :** శంకర్ పల్లి మండల పరిధిలోని పర్వేద అనుబంధ గ్రామమైన కొత్తగూడ గ్రామ శివారులో గల శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో నేడు (మంగళవారం) అమావాస్య సందర్భంగా శ్రీ భైరవి మహా హెూమం ఉంటుందని ఆలయ ధర్మాధికారి మాధవ రెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదం స్వీకరించాలని ఆలయ చైర్మన్ కోరారు.





# శంకర్ పల్లి - ఫతేపూర్ గుంతల రోడ్డును వెంటనే బాగుచేయాలి

## ప్రజాదర్బార్ లో ఫిర్యాదు చేసిన సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్

**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** శంకర్ పల్లి నుండి ఫతేపూర్ రోడ్డు మరమ్మతులు చేయలేక పోవడంతో ప్రజల ప్రాణాలు పోతున్నాయని, పాలకులు, అధికారులు స్పందించడం లేదని చేవెళ్ల ఆర్ డి ఓ కార్యాలయంలో ప్రజా దర్బార్ లో భాగంగా ఫిర్యాదు చేసిన సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్. దీనిపై వెంటనే స్పందించి గుంతలమైన రోడ్డును బాగు చేయాలని ఆయన కోరినట్లు తెలిపారు.



# ఈకో నేచురల్ కెమికల్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

## ఆలయ చైర్మన్ కవాడపు శివారెడ్డి

**బీబీ నగర్ రాజముద్ర న్యూస్ :** బీబీనగర్ మండలంలోని మహాదేవ్ పూర్ గ్రామంలోని అక్కన్న మాదన్న వేణుగోపాల స్వామి దేవాలయం పక్కనే ఉన్న ఈకో నేచురల్ కెమికల్ పరిశ్రమ నుండి వెలువడుతున్న విషవాయువుతో ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని వెంటనే కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆలయ చైర్మన్ కవాడపు శివారెడ్డి కమిటీ సభ్యులతో కలిసి సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన ప్రాచీనమైన వేణుగోపాల స్వామి దేవాలయానికి పక్కనే ఉన్న ఈకో నేచురల్ కెమికల్ పరిశ్రమ నుండి విపరీతంగా దుర్వాస రావడంతో ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారన్నారు. దేవుని దర్శనానికి వచ్చి ప్రశాంతంగా ఉండలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు వెలువడే దుర్వాసనకు గ్రామంలోని ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ అవస్థ పడుతున్నారని వెంటనే కంపెనీని మూసివేయాలని కోరారు.



# గ్రీన్ ఇండియా హరితసేన

- ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలి
- మండల హరిత సేన ఇంచార్జి పూలపల్లి పృద్విరాజ్



**చేవెళ్ల, రాజముద్ర న్యూస్:** గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేనలో భాగంగా చేవెళ్ల మండలంలోని ఆలూర్ గ్రామానికి చెందిన పూలపల్లి పృథ్వి రాజ్ ను చేవెళ్ల మండల హరితసేన ఇంచార్జ్ గా నియమించిన సందర్భంగా చేవెళ్ల పట్టణ నాయకులతో కలిసి మొక్కలు నాటిన పూలపల్లి పృథ్వి రాజ్. అనంతరం పృథ్వి రాజ్ మాట్లాడుతూ....ఇంత మంచి అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ కు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో-ఫౌండర్ రాఘవేందర్ కు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సెక్రటరీ అమృత లాల్ కు ధన్యవాదములు తెలియచేసారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు ప్రతిఒక్కరు ఒక ఉద్యమంల మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు పెద్దల ప్రభాకర్, మండల జనరల్ సెక్రెటరీ నరేందర్ రెడ్డి, రాంప్రసాద్, మాజీ ఎంపిటిసి ఎల్లన్న, మాజీ ఉపసర్పంచ్ భాస్కర్, ఉపేందర్ రెడ్డి, సైఫ్ అలీ ఖాన్, మమ్మద్ ఆసిఫ్, అభిషేక్, కార్తీక్ పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో వాస్తవికతను పరిష్కరించి నివేదిక అందజేయాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** క్షేత్రస్థాయిలో వాస్తవికతను పరిశీలించి సర్వే నివేదికను అందజేయాల్సి ఉంటుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం మద్గుల్ చిట్టంపల్లి లోని డిపిఆర్సి భవనంలో 50 రోజుల పని దినాల్లో లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణనిచ్చే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టానికి అనుగుణంగా భూముల సర్వే నిమిత్తం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి విడతలో వికారాబాద్ జిల్లాలో 151 మందికి లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టంలో సర్వే నంబర్ల వారిగా సర్వేలు నిర్వహించి రైతుల ఇబ్బందిని తొలగించేందుకు లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, ఎలాంటి తప్పిదాలకు తావునీయకుండా భూ సర్వే ప్రక్రియ కొనసాగించేందుకు సరైన శిక్షణను పొందాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ సమయంలో స్పష్టమైన అవగాహన కలిగి ఉండేలా అవగాహన కల్పించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న సర్వేయర్లు భూభారతి చట్టంలోని భూ సర్వేలు నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాలకు సంబంధించిన భూముల జోలికి వెళ్లకుండా, ప్రభుత్వ భూములను కూడా గుర్తించాల్సిన అవసరం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణా సామాగ్రి కిట్లను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, శిక్షణ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కేశవ్, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# బెల్లి లలితక్కకు నివాళి అర్పించిన టియు జేఏసీ

**భువనగిరి రాజముద్ర న్యూస్:** భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం తెలంగాణ ఉద్యమ గాన కోకిల బెల్లి లలితక్క 26వ వర్ధంతి వేడుకలను టి యు జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టీజేఏసీ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బెల్లి లలితక్క ఆట పాటలతో ప్రజలను ఉద్యమం వైపు మళ్ళించారని అన్నారు తెలంగాణ రాష్ట్ర సాధన ఏర్పాట్లు బెల్లి లలితక్క పాత్ర మరువలేనిదని అన్నారు ఈ కార్యక్రమంలో బెల్లీ లలితక్క కుమారుడు సూర్యం,ఉద్యమ కళాకారుల.వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డోలక్ యాదగిరి, టియు జెఏసి మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాకారం లావణ్య, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు చేర్యాల సుగుణమ్మ, చంద్రకళ, అనురాధ కొత్త లలిత గంగిరాజు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి

- కుటుంబాన్ని పరామర్శించిన అధికారులు సిబ్బంది
- అంత్యక్రియల కోసం ఆర్థిక సాయంగా రూ.30 వేలు అందజేత



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** తాండూరు ఎక్సైజ్ పోలీస్టేషన్ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుకు గురై సోమవారం మృతి చెందారు. ఈ క్రమంలో తాండూరు ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి...నాగర్ కర్నూల్ కు చెందిన శ్రీనివాస్, తాండూరు ఎక్సైజ్ పోలీస్టేషన్ లో మూడు సంవత్సరాలుగా హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. రెండు రోజుల క్రితం స్వగ్రామానికి వెళ్లిన శ్రీనివాస్ మంగళవారం తాండూరుకు రావాల్సి ఉంది. ఉదయం బయల్దేరుతుండగా శ్రీనివాస్ కు ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంభీకులు మృతదేహాన్ని నివాసానికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న తాండూరు ఎక్సైజ్ అధికారులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ నేపథ్యంలో చనిపోయిన శ్రీనివాస్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రంగారెడ్డి, వికారారాబాద్ ఈఎస్ ఆదేశాల మేరకు కుటుంబానికి ప్రభుత్వం తరుపున అంత్యక్రియల కోసం రూ.30వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ యూనియన్ నాయకులు రాజిరెడ్డి, అనంత్ రెడ్డి, నేతలు ఎల్. మురళీ, బాలరాజు, దామల నాయక్ తదిరులు పాల్గొన్నారు.



# సరైన సాగు పద్ధతులు పాటించి, అధిక దిగుబడులు రాబట్టాలి

- శాస్త్రవేత్త డాక్టర్ ప్రగతి కుమారి
- అల్లవాడలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**చేవెళ్ల, రాజముద్ర న్యూస్:** మండలం లోని అల్లవాడ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయఎం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త డా. సిహెచ్ ప్రగతి కుమారి పాల్గొన్నారు. వ్యవసాయఅల్లవాడలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం లో సరైన సాగు పద్ధతులు పాటించాలని వాటి ద్వార అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. గ్రామంలోని పలు పంటల మీద అవగాహన పెంచారు. భూసార పరీక్షలు, వాటి ప్రాముఖ్యత, ఎంత మోతాదులో ఎరువులు వాడాలో, భూసారాన్ని ఎ విధంగా పెంచుకోవాలో, అధిక దిగుబడులు ఎలా పొందాలో శాస్త్రీయంగా రైతులకు వివరించారు. గ్రామంలో రైతుల సమస్యలను తెలుసుకుని వాటిని ఏ విధంగా నివారించాలో తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి స్వాతి మాట్లాడుతూ...గ్రామంలోని రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేస్తూ సుస్థిర వ్యవసాయాన్ని అవలంబించాలని సూచించారు. పరిశోధక విద్యార్థిని పి దేవి శ్రావణి మాట్లాడుతూ...మట్టి నమూనా సేకరణ, ప్రాముఖ్యత తెలియజేస్తూ ఈ వానకాలం పంట నుండి మట్టి పరీక్ష చేసుకుని సరైన మోతాదు లో రసాయనిక ఎరువులని, సేంద్రియ ఎరువులతో కలిపి పంట దిగుబడులను పెంచుకోవాలని తెలియజేశారు. అల్లవాడ గ్రామ రైతులందరూ ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క సందేహాలను శాస్త్రవేత్తలతో చర్చించి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డా. జి వినయ్, పంచాయతీ సెక్రటరీ నిరంజన్ పాల్గొన్నారు.



# మా ఇబ్బందులను గుర్తించి, బీఫ్ షాప్‌ను తొలగించాలి

## మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన 13వ వార్డు ప్రజలు

**శంకర్‌పల్లి, రాజముద్ర న్యూస్ :** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో గల బీప్ దుకాణాన్ని వెంటనే తొలగించి, తమకు తగిన న్యాయం చేయాలని వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ యోగేష్ కు సోమవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. కాలనీలో బీఫ్ షాప్ ఉండడం వలన కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు లేఖలో పేర్కొన్నారు. బీఫ్ షాపు వారు తమ ఇష్టానుసారంగా కళేబరాల వ్యర్థాలను అక్కడే చుట్టుపక్కల పడి వేయడంతో కాలనీలో తీవ్ర దుర్వాసన వెదజల్లడంతో భరించలేకపోతున్నామని వాపోయారు. కళేబరాల బొక్కలను కుక్కలు తీసుకువచ్చి ఇండ్ల ముందు వదిలిపెడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై బీఫ్ షాపు వారికి తెలియపరచగా, ఏమి చేస్తారో చేసుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్టు వారు లేఖలో పేర్కొన్నారు. ఈ విషయంలో మున్సిపల్ శాఖ వారు వెంటనే స్పందించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్ కు ఇచ్చిన ఫిర్యాదు లేఖలో పేర్కొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్

**వలిగొండ రాజముద్ర న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన నిజం రిపోర్టర్ కూచిమల్ల నాగేష్ మాతృమూర్తి కూచిమల్ల లక్ష్మమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సౌజన్యంతో సమకూర్చిన 10000 రూపాయలను వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబానికి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షులు బాలగోని హనుమంత్ గౌడ్, సభ్యులు బోడిగే సుదర్శన్ గౌడ్, రెబ్బ కుమారస్వామి,బలుగూరి వెంకట్ రెడ్డి,దేశపాక కృష్ణ స్వామి, నీలం నరేందర్, సంగిశెట్టి విజయ్ కుమార్, దంతూరి నరేష్, మార్క భగవంత, వీసం రాజు పాల్గొన్నారు.

# సినిమా వాళ్ల వ్యాఖ్యలు అహంకారపూరితం.. వారి విజ్ఞతకే వదిలేశాం

## మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం:** అగ్ర కథానాయకుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు' మూవీ విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ అనే అంశం ఎందుకు తెరపైకి తీసుకొచ్చారని ఏపీ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రశ్నించారు. 'మాకు ప్రభుత్వంతో సంబంధం లేదు. మా నిర్ణయాలు మేము తీసుకుంటాం' అంటున్న కొందరు, దానిని రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్న వైసీపీ.. కొన్ని వాస్తవాలను గ్రహించాలన్నారు. ఏపీ ప్రభుత్వం సినిమా పరిశ్రమకు అన్ని విధాలా సహకరిస్తుంటే ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ.. ప్రస్తుతం సినిమా పరిశ్రమ, ఏపీ ప్రభుత్వం మధ్య నెలకొన్న పరిస్థితులపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

### అల్లు అరవింద్ వ్యాఖ్యలు సహేతుకం

"హరి హర వీరమల్లు' మూవీ విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ విషయం ఎందుకు తెరపైకి వచ్చింది. ఆ టాపిక్ బయటకు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి నిర్ణయాన్ని తెలియజేయాల్సింది కదా! ఏడాదిగా ఏపీ ప్రభుత్వం ఏనాడైనా మీ సినిమాలకు ఇబ్బంది కలిగించిందా? సినీ నిర్మాతలు విడివిడిగా వచ్చి అడిగినా.. టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చాం. సమష్టిగా రండి. సినీ పరిశ్రమ సమస్యలు పరిష్కరించుకుందాం. అల్లు అరవింద్‌గారి వ్యాఖ్యలు సహేతు కంగా ఉన్నాయి. ప్రస్తుతానికి థియేటర్ల బంద్ లేదన్నారు కా బట్టి, సమస్య సమసిపోయినట్లే. భవిష్యత్తులో ఏ రకంగా ముం దుకు తీసుకెళ్లాలనే దానిపై కార్యాచరణ అవసరం. పరిశ్రమకు తొలి నుంచి గౌరవమిస్తూ, ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇప్పుడూ చలన చిత్రాభివృద్ధి జరగాలని కృషి చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు. ఆ రోజుల్లోనే ఆయన కున్న పరిచయాల ద్వారా వివిధ కార్యక్రమాలను చేపట్టారు."

### అది వారి అహంకారమే..


"ప్రతి సినిమా విడుదలకు సదరు నిర్మాతలు నా దగ్గరకు వచ్చి టికెట్ రేట్లు పెంచాలని కోరుతున్నారు. ఏ చిత్రం అయినా బడ్జెట్‌ను చూసి ధరలు పెంచమని అభ్యర్థిస్తున్నారు. మేము సంబంధిత శాఖతో మాట్లాడి చెబుతున్నాం. అందరూ ఓ విషయం అర్థం చేసుకోవాలి. పరిశ్రమకు సంబంధించిన అంశాలు సినిమాటోగ్రఫీశాఖ పరిధిలో ఉన్నప్పటికీ థియేటర్లు, టికెట్ ధరల పెంపును హెూంశాఖ ముఖ్య కార్యదర్శి చూస్తారు. సినిమా రంగానికి సహకారం అందించాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చెబుతూనే ఉన్నారు. తగిన సూచనలు సైతం చేస్తున్నారు. వాటికి అనుగుణంగా టికెట్ ధరల పెంపు విషయంలో నిర్ణయం తీసుకుంటున్నాం. అయి తే, పెంచిన రేట్లపై కొందరు కోర్టులో పిల్ దాఖలు చేస్తున్నారు. దీంతో ప్రతి సినిమాకు ప్రిన్సిపల్ సెక్రటరీ లేక సంబంధిత శాఖకు చెందిన అధికారులు కోర్టుకు వెళ్లి సమాధానం చెప్పాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రేట్ల పెంపును ఆమోదించడానికి ఇబ్బంది పడుతున్నా.. సినిమా పరిశ్రమకు సహకరించాలనే ఉద్దేశంతో ఏడాది కాలంగా అనుమతులు ఇస్తున్నాం. అయితే, కొంతమంది 'మా సమస్యలు మేమే పరిష్కరించుకుంటాం, బయట వారు ఎవరూ రావొద్దు' అంటున్నారు. అది అహంకార పూరితంగా అనిపిస్తోంది. ఎవరి ప్రోద్బలంతో ఇలా అంటున్నారో తెలియదు"

### అసలు ఆయనకు మానవత్వం ఉందా?

"గత ప్రభుత్వం అగ్ర హీరోలందరినీ పిలిచి ఏ విధంగా అవమానించిందో అందరం చూశాం. అప్పుడు మంత్రులుగా పనిచేసిన వారు ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. 'సినిమా అనేది వ్యాపారమని, దానికి సంబంధించిన నిర్ణయాలు వాళ్లే తీసుకుంటారు' అని అంటున్నారు. అప్పుడు మీరు చేసిన నిర్వాకాలు ఏంటో అందరికీ తెలుసు. సినిమాకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వ సహకారం ఏదో ఒక స్థాయిలో కచ్చితంగా ఉంటుంది. ఆ మాజీ మంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే.. అసలు మానవత్వం ఉందా?అనిపిస్తోంది. ఒక పోరాట యోధుడి కథతో రూపొందిన చిత్రం 'ఫ్లాప్ మూవీ' అంటున్నారు. సినిమా విడుదల కాకముందే స్టేట్‌మెంట్ ఇచ్చారంటే.. ఆయన ఎంతమంది కుటుంబాలతో ఆడుకున్నా డో అర్థమవుతోంది. బాధ్యత కలిగిన మంత్రిగా పనిచేసిన వ్యక్తి మాట్లాడే మాటలేనా ఇవి? ఎదుటి వ్యక్తి చనిపోవాలని కోరుకోవడం ద్వారా రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తున్నావా? అసలు నీకు మానవత్వం ఉందా? ఇలాంటి వారే 'జంతు .. మూరత్వానికి నమూనా..' అని జంధ్యాలగారు ఎప్పుడో చెప్పారు. ప్రజలందరూ మీ చర్యలను గమనిస్తున్నారు"

### సినిమా రంగం అభివృద్ధికి పాలసీ

"సినిమా రంగానికి సహకరిస్తున్నప్పుడు మీరు వచ్చి కలిస్తే సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పాం. కలవటం, కలవకపోవటం వారి విజ్ఞతకే వదిలేశాం. వారు రాలేదని మేమెప్పుడైనా సినిమాలను అడ్డుకున్నామా? మనం దరం కలిసి సమస్యలు పరిష్కరించుకుందామని నేను లేఖరా శాను. సినిమా ఇండస్ట్రీకి ఒక పాలసీ తీసుకొద్దామని అంటు న్నాం. ఎగ్జిబిటర్లకు సమస్యలు ఉన్నాయి. సింగిల్ థియేటర్ల వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటివి పరిష్కరించు కోవడానికి ఓ విధానం తీసుకొస్తామని చెబుతున్నాం. అలాగే మల్టీప్లెక్స్‌లో టికెట్, తినుబండారాల ధరలపైనా విధి విధానా లు రూపొందించబోతున్నాం. ఇందుకు సంబంధించి విచార ణకు ఆదేశించాం. నివేదిక వచ్చిన తర్వాత దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటాం. గత ప్రభుత్వంలా కక్షసాధింపు చర్యలు మాత్రం ఉండవు"అని కందుల దుర్గేష్ అన్నారు.



## మళ్లీ పెరుగుతున్న కొవిడ్ కేసులు..

### ఐసీఎంఆర్ చీఫ్ ఏమన్నారంటే?

**న్యూఢిల్లీ :** దేశంలో మళ్లీ కొవిడ్ కేసులు కలకలం రేపుతున్నాయి. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటకలాంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ కీలక సూచనలు చేశారు. కరోనా కొత్త వేరియంట్ల పట్ల భయాందోళనలు అవసరం లేదన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రభుత్వం, ఇతర ఏజెన్సీలు ప్రస్తుత పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయని తెలిపారు. తన అభిప్రాయం ప్రకారం ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోవడం మాత్రం అవసరమని పేర్కొన్నారు. ఎవరైనా క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి సంబంధిత సమస్యలు ఉన్నవారైతే.. ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

#### రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా..

దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009గా ఉండగా.. వారం వ్యవధిలో 750 మందికి కొత్తగా కరోనా సోకిందని సోమవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. డేటాబోర్డులో వెల్లడించిన సమాచారం ప్రకారం.. ఈ ఉదయం 8గంటల వరకు రాష్ట్రాల వారీగా కొవిడ్ యాక్టివ్ కేసుల వివరాలు పరిశీలిస్తే.. కేరళలో అత్యధికంగా 430 క్రియాశీల కేసులు ఉండగా.. మహారాష్ట్ర (209), ఢిల్లీ (104), గుజరాత్ (83), తమిళనాడు (69), కర్ణాటక (47), ఉత్తరప్రదేశ్ (15), రాజస్థాన్ (13), పశ్చిమబెంగాల్ 12, పుదుచ్చేరి 9, హరియాణా 9, ఏపీ 4, మధ్యప్రదేశ్ 2, తెలంగాణ, గోవా, ఛత్తీస్‌గఢ్‌లలో ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.



## ముంబయిలో రెడ్ అలర్ట్

### 107 ఏళ్ల నాటి వర్షపాత రికార్డు బద్దలు..

**ముంబయి :** దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో కుండపోతగా వర్షం కురుస్తోంది. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం 11 సమయానికి బీఎంసీ పరిధిలోని చాలా ప్రదేశాల్లో 200 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా దక్షిణ ముంబయి వానల ప్రభావం తీవ్రంగా ఉంది. సోమవారం మధ్యాహ్నం ఐఎండీ ముంబయి, థానే, రాయగడ్, రత్నగిరి ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ప్రాంతాలతో పాటు వీటి పొరుగు జిల్లాల్లో కూడా అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మంగళవారం ఉదయం వరకు ఈ హెచ్చరికలు అమల్లో ఉంటాయని పేర్కొంది. బీఎంసీ పరిధిలో ఉదయం 11 గంటల నాటికి నారిమన్‌పాయింట్ స్టేషన్ (252 మి.మి.), బైకుల్లా ఈవార్డ్ (213మి.మి.), కొలాబా (207మి.మి.), డు టకి స్టేషన్ (202మి.మి.), మెరైన్ లైన్స్, చందన్‌వాడీ (180 మి.మి.), మెమోన్‌వాడ (183 మి.మి.), వర్లీ (171 మి.మి.) వర్షపాతం నమోదైంది. నేటి ఉదయం కొలాబాలో ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. ఇక కొలాబా అబ్జర్వేటరీలో మే నెలలో వర్షపాతం 295 మి.మి. గా నమోదైంది. మే నెలలో 107 ఏళ్లలో కురిసిన అత్యధిక వర్షపాతం ఇదే. 1918లో అత్యధికంగా 279.4 మి.మిగా నమోదైంది. కానీ, ఇప్పుడు ఆ రికార్డు బద్దలైంది. ఈ సారి మహారాష్ట్రలో పది రోజుల ముందుగానే.. నైరుతి రుతుపవనాల ప్రభావం మొదలైంది. సాధారణంగా జూన్ 5 నుంచి ఇవి ప్రారంభమవుతూ ఉంటాయి. 1990 తర్వాత సీజన్ కంటే ఇంత ముందుగా ముంబయిలో వర్షాలు పడటం ఇదే తొలిసారి.



## తిరగబడిన స్పీడ్‌బోటు..

### గంగూలీ సోదరుడి కుటుంబానికి త్రుటిలో తప్పిన ప్రమాదం

**పూరీ:** మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ సోదరుడు స్నేహాశీష్ కుటుంబానికి త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఒడిశాలోని పూరీ తీరంలో వీరు ప్రయాణిస్తున్న స్పీడ్‌బోటు ఒక్కసారిగా తిరగబడింది. అప్రమత్తమైన లైఫ్ గార్డ్స్ వెంటనే రంగంలోకి దిగి వారిని రక్షించారు. స్నేహాశీష్, అతడి భార్య అర్పిత పూరీ బీచ్‌లో వాటర్ స్పోర్ట్స్ యాక్టివిటీ చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. బోటులో సరిపడా ప్రయాణికులు లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అర్పిత నిర్వాహకులపై మండిపడ్డారు. "సముద్రంలో అప్పటికే అలల తీవ్రత ఎక్కువగా ఉంది. సాధారణంగా ఒక్కో స్పీడ్‌బోటులో 10 మంది ప్రయాణికులు ఉండాలి. కానీ ఇక్కడ ఎక్కువ డబ్బులకు ఆశపడి కేవలం ముగ్గురు, నలుగురిని మాత్రమే ఎక్కించుకుంటున్నారు. బోటు తేలికగా ఉండటంతో భారీ అలకు తిరగబడింది" అని ఆమె తెలిపారు.

**లైఫ్ గార్డ్స్ లేకపోయి ఉంటే..** ఈ రోజు తాము ప్రాణాలతో ఉండేవాళ్లం కాదని అర్పిత ఆవేదన వ్యక్తం చేశారు. బోట్లను నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. కాగా.. సముద్రం నుంచి వీరిని రక్షిస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

### ఉగ్రస్థావరాలపై దాడి తర్వాతే

## పాక్‌కు సమాచారం : జైశంకర్

ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్ర స్థావరాలపై దాడులు పూర్తయ్యాకే పాకిస్థాన్‌కు సమాచారం అందించామని విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టతనిచ్చారు. అప్పటికే ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలో కూడా ప్రకటన విడుదలైందన్నారు. విదేశాంగశాఖకు చెందిన కాన్సులేటీవ్ కమిటీ ఆఫ్ పార్లమెంట్ సమావేశం సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "ఉగ్ర స్థావరాలపై దాడులు ముగిశాక. పాకిస్థాన్‌కు చెందిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో)కు సమాచారం అందించాము. అప్పటికే పీఐబీ తొలి ప్రకటన జారీ అయింది" అని జైశకంర్ ప్యానల్‌కు వెల్లడించారు. ఎంపీల బృందాలు ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో పర్యటిస్తున్న వేళ.. దేశం మొత్తం ఒక్కతాటిపై నడవాలని అభ్యర్థించారు. ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ కంటే ముందే పాక్ చెప్పినట్లు కాంగ్రెస్ ప్రచారం చేయడం.. వాస్తవాలను వక్రీకరించడమేనని ఆయన వ్యాఖ్యానించినట్లు



సీఎన్‌బీసీ-న్యూస్18 కథనంలో పేర్కొంది. పాక్‌కు సమాచారం విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుపట్టిన విషయం తెలిసిందే. ఇస్లామాబాద్‌కు ముందుగానే ఆపరేషన్ విషయం చెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

## భారత్‌కు చైనానే ప్రధాన శత్రువు..

### బీజింగ్ వద్ద 1,000 అణ్వాయుధాలు..

#### అమెరికా రక్షణ నిఘా సంస్థ నివేదిక అంచనా

**చైనా :** చైనా తన సైనిక శక్తిని వేగంగా ఆధునికీకరిస్తోందని, తైవాన్‌ను ఆక్రమించే ప్రయత్నాల్లో భాగంగా మిలిటరీ సామర్థ్యాన్ని పెంచుకుంటోందని అమెరికా నివేదిక వెల్లడించింది. 'వరల్డ్‌వైడ్ థ్రెట్ అసెస్‌మెంట్' పేరుతో అగ్రరాజ్య రక్షణ నిఘా సంస్థ ఈ నివేదికను విడుదల చేసింది. ఇందులో భారత్‌కు పొరుగు దేశాలతో ఉన్న ముప్పు అంచనాలను కూడా వెల్లడించింది. 2030 నాటికి చైనా వద్ద కనీసం 1000 అణ్వాయుధాలు ఉంటాయని దీనిలో అంచనా వేసింది. "చైనాను ప్రధాన శత్రువుగా భారత్ భావిస్తోంది. అందుకు తగినట్లుగానే న్యూదిల్లీ రక్షణ పరమైన నిర్ణయాలు ఉంటున్నాయి. బీజింగ్‌ను ఎదుర్కోవడం కోసం తన సైనిక బలం పెంచుకోవడంపై దృష్టి సారిస్తోంది. తూర్పు ఆసియాలో బలమైన శక్తిగా ఉండేందుకు చైనా తన వ్యూహాత్మక లక్ష్యాలను కొనసాగిస్తోంది. తైవాన్, ఫిలిప్పీన్స్ వంటివాటిపై బహుముఖ ఒత్తిడి పెంచాలని చూస్తోంది. వాణిజ్యం, దౌత్యం, భద్రత పరంగా అమెరికా ప్రపంచ నాయకత్వాన్ని సవాల్ చేస్తోంది" అని అగ్రరాజ్య నివేదిక వెల్లడించింది. ఇందులో చైనా ఆయుధ సంపత్తి గురించి కూడా అగ్రరాజ్య రక్షణ నిఘా సంస్థ ప్రస్తావించింది. "2025లో తమ మిలిటరీ బడ్జెట్‌ను 5.2 శాతం పెంచి 247 బిలియన్ డాలర్లు కేటాయిస్తున్నట్లు చైనా ప్రకటించింది. కానీ, రక్షణ రంగంపై బీజింగ్ చేస్తున్న ఖర్చు





ఇంతకంటే ఎక్కువగానే ఉండే అవకాశం ఉంది. గతేడాది ఈ దేశం అనధికారికంగా దాదాపు 304-377 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు అంచనా. చైనా వద్ద ఆపరేషనల్ న్యూక్లియర్ వార్‌హెడ్స్‌కు ఇప్పటికే 600 దాటాయి. 2030 నాటికి ఈ సంఖ్య 1000కి పైగా ఉండొచ్చు. 2035 వరకు బీజింగ్ తన సైనిక శక్తిని పెంచుకుంటూనే ఉంటుందని అంచనా" అని ఆ నివేదిక వెల్లడించింది. పాకిస్థాన్ గురించి కూడా ఈ నివేదికలో ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఆ దేశానికి సైనిక, ఆర్థికపరంగా చైనా నుంచి పూర్తి మద్దతు లభిస్తున్నా.. భారత్‌ను మాత్రం ఓ అస్తిత్వ ముప్పుగానే భావిస్తోందని పేర్కొంది. న్యూదిల్లీ సైనిక శక్తిని దృష్టిలో ఉంచుకొని.. అణ్వాయుధాల అభివృద్ధి సహా సైనిక ఆధునికీకరణ ప్రయత్నాలు కొనసాగిస్తోందని తెలిపింది.

## పాక్ ఉగ్రవాదుల పుట్ట..

### ప్రపంచంలో మరెక్కడా అంత మంది లేరు : గులాం నబీ ఆజాద్

**న్యూఢిల్లీ :** ఉగ్రవాదంతో అంటకాగుతూ మన దేశంపై విషం చిమ్ముతున్న పాకిస్థాన్‌ను ఎండగట్టేందుకు వివిధ పార్టీల ఎంపీల నాయకత్వంలోని బృందాలు ప్రపంచదేశాలకు వెళ్లాయి. భాజపా నేత బైజయంత్ పాండా నేతృత్వంలోని బృందం బహ్రెయిన్‌లో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా బృంద సభ్యుల్లో ఒకరైన జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి గులాం నబీ ఆజాద్ మాట్లాడుతూ.. ప్రపంచం మొత్తంతో పోల్చితే పాకిస్థాన్‌లోనే అత్యధిక సంఖ్యలో ఉగ్రవాదులున్నారని విమర్శిం చారు. బహ్రెయిన్ వివిధ మతాల సమ్మేళనమని, ప్రజల్లో ఎటు వంటి విభేదాలు లేవని అన్నారు. ఇది ఓ మినీ ఇండియాలా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. అఖిల పక్ష బృందంలో ఉన్న తామంతా వేర్వేరు పార్టీలకు చెందినవారిమైనా.. ఐక్యంగా ప్రపంచ దేశాల ముందుకు వచ్చామన్నారు. కానీ, పాక్ మతపరమైన భావజాలంతో ఏర్పడిన దేశమని.. అయినా కూడా అక్కడి వారిలో ఐక్యత లోపించిందని విమర్శలు గుప్పించారు. పాకిస్థాన్‌తో సహా ప్రపంచ దేశాలతో సత్సంబంధాలు కొనసాగించడానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని అన్నారు. పాక్ అధినేతలతో శాంతి చర్చలు జరపడానికి అనేకసార్లు ప్రయత్నించారని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై అక్కడి నేతలకు వివరిస్తూ.. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ కేవలం ఉగ్రస్థావరాలే లక్ష్యంగా దాడులు చేసిందని..



సాధరణ ప్రజలకు ఎటువంటి నష్టం కలిగించలేదన్నారు. అయినప్పటికీ దాయాది దేశం భారత సరిహద్దు ప్రాంతాల్లోని పౌరులపై దాడులకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' రూపంలో ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది. పీఓకే, పాక్‌లోని ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేసింది. తర్వాత పాక్ రెచ్చగొట్టే చర్యలను మన బలగాలు తిప్పికొట్టాయి. ఈనేపథ్యంలోనే కేంద్రం దౌత్య యుద్ధాన్ని ప్రారంభించింది. అందులో భాగంగా భారత్ ఉగ్రవాదులపై జరిపిన దాడుల గురించి ప్రపంచ దేశాలకు వివరించడానికి ప్రతినిధి బృందాలను విదేశాలకు పంపింది.

### యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు

## పాక్‌లో ఏకే 47లతో భద్రత

**న్యూఢిల్లీ :** పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ అరెస్టయిన హరియాణా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఓ స్కాటిష్ యూట్యూబర్ తీసిన వీడియోలో జ్యోతి మల్హోత్రాకు సంబంధిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆమె పాకిస్థాన్‌లో పర్యటించిన సమయంలో స్కాటిష్ యూట్యూబర్ క్యాలమ్ మిల్ సైతం తన పర్యటనలో భాగంగా పలు వీడియోలు చిత్రీకరించి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశారు. వాటిలోని ఓ వీడియోలో లాహోర్‌లోని అనార్కలి బజార్‌లో జ్యోతి వీడియోలు తీస్తూ క్యాలమ్ మిల్‌కు ఎదురు పడ్డారు. అతడు జ్యోతిని పలకరిస్తూ..తాను స్కాటిష్ యూట్యూబర్‌గా పరిచయం చేసుకున్నాడు. తాను భారత్ నుంచి వచ్చానని జ్యోతి సమాధానం చెప్తూ.. 'మొదటి సారి పాక్‌కు వచ్చారా' అని అతడిని ప్రశ్నించింది. ఇప్పటి వరకు ఐదుసార్లు వచ్చినట్లు అతడు చెప్పాడు. పాకిస్థాన్ ఆతిథ్యం గురించి మిల్ ఆమె అభిప్రాయాన్ని అడగగా.. చాలా బాగుందని సమాధానం ఇచ్చింది. అనంతరం ఆమె వెళ్తుండగా.. ఆరుగురు వ్యక్తులు సాధారణ దుస్తుల్లో ఏకే 47 తుపాకీలతో జ్యోతికి భద్రత కల్పిస్తున్నట్లు గుర్తించిన మిల్ వారి ఆయుధాలను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వారు ధరించిన జాకెట్లపై "నో ఫియర్" అని రాసి ఉన్నట్లు వీడియోలో కనిపించింది. ఆమెకు అన్ని తుపాకులతో భద్రత కల్పించాల్సిన అవసరం ఏముంది అంటూ అతడు తన అభిమానులను ఉద్దేశించి ప్రశ్నించాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియోలో ఆమె చుట్టూ మరికొంతమంది పర్యాటకులు





ఉండడంతో సాయుధులు ఆమెకు మాత్రమే భద్రత కల్పించారా? లేదా? ఆమెతో ఉన్న బృందం మొత్తానికీ భద్రత కల్పించారా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. గూఢచర్యం కేసుకు సంబంధించి జరుగుతున్న దర్యాప్తులో.. పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో తనకు సంబంధాలున్నట్లు జ్యోతి మల్హోత్రా అంగీకరించినట్లు అధికారులు పేర్కొన్నారు. పాక్ హైకమిషన్‌లో పనిచేసే డానిష్‌తో తాను నిత్యం టచ్‌లో ఉండేదాన్నని పేర్కొంది. 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్లిన సమయంలో తొలిసారి డానిష్ పరిచయం అయ్యాడని ఆమె వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా జ్యోతి పాక్‌కు సమాచారం చేరవేసినట్లు అనుమానిస్తున్నారు. పాక్ హైకమిషన్ కార్యాలయానికి వీసా కోసం వచ్చే వారిని ట్రాప్ చేసి వారిని డానిష్ గూఢచర్యానికి వాడుకొనేవాడని.. యూట్యూబర్ జ్యోతి కూడా వీసా కోసం వెళ్లగా ఆమెను ట్రాప్ చేశాడని అధికారులు పేర్కొన్నారు.



### బంగ్లాదేశ్ యువతులతో

## అక్రమ వివాహాలు మనకొద్దు

### చైనా అడ్వైజరీ

**చైనా :** 'మ్యారేజ్ స్కామ్స్' విషయంలో తమ పౌరులకు చైనా హెచ్చరికలు జారీ చేసింది. పెళ్లి చేసుకోవడానికి ఆ దేశంలో యువతుల కొరత ఏర్పడటంతో దానిని అధిగమించడానికి అక్రమమార్గంలో వివాహాలు చేసుకొంటున్నట్లు గుర్తించిన నేపథ్యంలో కీలక చర్యలు చేపట్టింది. ఆ దేశ మీడియా కథనాల ప్రకారం.. మోసపూరిత క్రాస్ బోర్డర్ డేటింగ్ వీడియోలు, సమాచారం, అనధికారిక మ్యాట్రిమోనీల విషయంలో జాగ్రత్తగా ఉండాలని బంగ్లాదేశ్‌లోని చైనా రాయబార కార్యాలయం తమ పౌరులను హెచ్చరించింది. బంగ్లా యువతులతో అక్రమ వివాహాలు వద్దని, అక్కడ పెళ్లిళ్లు చేసుకొనేముందు అన్ని అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించింది. చైనాలో కొన్నేళ్లుగా వివాహాల సంఖ్య తగ్గుముఖం పడుతూవస్తోంది. రోజురోజుకు ఉద్యోగావకాశాలు తగ్గుతుండటం, ఉద్యోగాల్లో స్థిరపడిన అనంతరమే కుటుంబం ఏర్పాటు చేసుకోవాలనే ఆలోచన, యువతుల సంఖ్య తగ్గుతుండటం వంటివి కారణమవుతున్నాయి. మరోపక్క దాదాపు మూడు కోట్లమంది యువకులకు జీవిత భాగస్వాములు దొరకని పరిస్థితి నెలకొంది. ఈ వివాహాల కోసం బంగ్లా యువతులను చైనాకు అక్రమరవాణా చేస్తున్నారని ఇటీవల మీడియాలో కథనాలు వచ్చాయి. చట్ట విరుద్ధంగా ఈ పెళ్లిళ్ల తంతు నడుస్తోందని, ఆ తర్వాత న్యాయపరమైన చిక్కులకు దారితీయొచ్చని ఎంబసీ తన అడ్వైజరీలో పేర్కొంది. సరిహద్దు ఆవల లైంగిక సంబంధాలు, వివాహాల బాధితులు వెంటనే పబ్లిక్ సెక్యూరిటీ అథారిటీకి ఫిర్యాదు చేయాలని సూచించింది. ఈ తరహా పెళ్లిళ్లు చేసుకుంటే.. మానవ అక్రమరవాణా కింద చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. బంగ్లా చట్టాల ప్రకారం.. మానవ అక్రమరవాణాకు పాల్పడి, దోషిగా తేలితే ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారు. కేసు తీవ్రతను బట్టి యావజ్జీవ, మరణశిక్షలు కూడా ఉండొచ్చు. కొన్ని క్రిమినల్ నెట్‌వర్క్‌లు గతంలో ఆ దేశ యువతులను భారత్‌కు ట్రాఫికింగ్ చేసిన సందర్భాలూ ఉన్నాయి. ఇలాంటి ఆరోపణలతో కొన్నేళ్ల కిందట ఢాకాలో 11 మందిని అరెస్టు చేశారు. యువతుల అక్రమ రవాణకు టిక్‌టాక్ వంటి ప్లాట్‌ఫామ్‌లను వినియోగించారని అప్పట్లో మీడియా కథనాలు వెల్లడించాయి.



## సౌత్ కరోలినాలో కాల్పుల కలకలం

### 11 మందికి గాయాలు

**యూఎస్ :** అమెరికాలోని దక్షిణ కరోలినాలో కాల్పులు చోటుచేసుకున్నాయి. లిటిల్ రివర్ ప్రాంతంలో ఆదివారం రాత్రి 9.30 గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు ఈ దారుణానికి తెగబడ్డారు. దీంతో ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రజలు పరుగులు పెట్టారు. ఈ దాడిలో 11మంది గాయపడగా వారిని ఆస్పత్రికి తరలించినట్లు హారీ కౌంటీ పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర విభాగాలు ఘటనాస్థలికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాయి. భారీ సంఖ్యలో అంబులెన్స్‌లు అక్కడికి చేరుకున్నాయి. నివాస సముదాయాల మధ్య ఎవరు కాల్పులు జరిపారనే విషయాలు తెలియాల్సి ఉందని.. త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఇటీవల సౌత్ కరోలినాలో అరాచకశక్తుల ఆగడాలు విపరీతంగా పెరిగిపోయాయి. గతనెలలో ఇదే విధంగా దక్షిణ కరోలినాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన మిర్టిల్ బీచ్‌లో దుండగులు కాల్పులకు పాల్పడడంతో ఓ వ్యక్తి మరణించగా.. 11మంది తీవ్రంగా గాయపడ్డారు. మరో ఘటనలో నార్త్ ఓషన్ బౌలేవార్డ్‌లో ఓ వ్యక్తి ప్రజలపై ఒక్కసారిగా కాల్పులకు తెగబడడంతో పలువురు గాయపడ్డారు. పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో అతడు మరణించినట్లు అధికారులు పేర్కొన్నారు.

## భారత్ 'బాయ్‌కాట్' వేళ..

### తుర్కియే-పాక్ తొలి భేటీ



ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు సాయం చేసిన తుర్కియేపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఆ దేశ ఉత్పత్తులను నిషేధించాలంటూ 'బాయ్‌కాట్ తుర్కియే' నినాదం మార్మోగుతోంది. ఈ క్రమంలోనే తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ తో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భేటీ అయ్యారు. ఇస్తాంబుల్‌లో ఆదివారం రాత్రి వీరి సమావేశం జరిగింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పాక్ ప్రధాని చేసిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. "నా ప్రియమైన సోదరుడు ఎర్డోగాన్‌తో గౌరవప్రద భేటీ జరిగింది. భారత్‌తో ఉద్రిక్తతల సమయంలో మాకు అండగా నిలిచినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. వాణిజ్యం, పెట్టుబడులకు సంబంధించి ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాలను సమీక్షించాం. ఇరు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. పాక్-తుర్కియే స్నేహబంధం సుదీర్ఘకాలం కొనసాగాలి" అని షెహబాజ్ షరీఫ్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. అటు పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ కూడా షెహబాజ్ వెంట వెళ్లారు. దీనిపై ఎర్డోగాన్ కూడా స్పందించారు. ఇరు దేశాల మధ్య బలమైన స్నేహబంధం ఉందని అన్నారు. రాజకీయ, వాణిజ్య రంగాల్లో చారిత్రక బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత వీరిద్దరూ భేటీ అవడం ఇదే తొలిసారి. భారత్-తుర్కియే మధ్య విభేదాలు నెలకొన్న వేళ.. ఈ పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పహల్గాం ఉగ్రదాడి జరిగిన తర్వాత ప్రపంచమంతా ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తున్న సమయంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ఎర్డొగాన్ కలిసిన సంగతి తెలిసిందే. ఆ దేశానికి వత్తాసు పలికారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండించలేదు సరికదా.. మృతి చెందిన పర్యాటకుల కుటుంబాలకు సానుభూతి కూడా వ్యక్తం చేయడానికి ఆయన ఇష్టపడలేదు. ఇక, 'ఆపరేషన్ సిందూర్' సమయంలోనూ డ్రోన్ల సాయమే కాకుండా.. తుర్కియే తమ సైనిక సిబ్బందిని కూడా పంపినట్లు వార్తలు వచ్చాయి. పాక్ ప్రయోగించిన వాటిల్లో చాలా వరకు ఆ దేశానికికు చెందిన 'అసిస్ గార్డ్ సోనగర్' డ్రోన్లుగా గుర్తించారు. దీంతో భారత్‌లో తుర్కియేపై నిరసన సెగ మొదలైంది.

# అగ్రస్థానానికి పంజాబ్



## టాప్-2లో చోటు ఖాయం
## మెరిసిన ప్రియాంశ్, ఇంగ్లిస్

**జైపూర్ :** పంజాబ్ కింగ్స్ సత్తా చాటింది. తన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో.. సూపర్ ఫామ్‌లో ఉన్న ముంబయి ఇండియన్స్‌పై ఘనవిజయం సాధించింది. సూర్యకుమార్ యాదవ్ (57బీ 39 బంతుల్లో 6ఐ4, 2ఐ6) రాణించడంతో మొదట ముంబయి 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. అర్ష్‌దీప్ (2/28), యాన్సెన్ (2/34) కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. వైశాఖ్ కూడా రెండు వికెట్లు పడగొట్టాడు. జోష్ ఇంగ్లిస్ (73బీ 42 బంతుల్లో 9ఐ4, 3ఐ6), ప్రియాంశ్ ఆర్య (62బీ 35 బంతుల్లో 9ఐ4, 2ఐ6) చెలరేగడంతో లక్ష్యాన్ని పంజాబ్ 18.3 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. బుమ్రా (1/23) కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు.

ఆ ఇద్దరి జోరు: పంజాబ్ ఛేదనలో ప్రియాంశ్, ఇంగ్లిస్‌లే హీరోలు. ఈ ఇద్దరి మెరుపు భాగస్వామ్యమే (59 బంతుల్లో 109) పంజాబ్‌ను అలవోకగా గెలిపించింది. ప్రియాంశ్‌తో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించిన ప్రభ్‌సిమ్రన్ (13) షాట్లు ఆడేందుకు ఇబ్బంది పడ్డాడు. చివరికి అయిదో ఓవర్లో బుమ్రా బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ప్రియాంశ్‌కు అప్పుడు తోడయ్యాడు ఇంగ్లిస్. ఇద్దరూ దూకుడుగా ఆడుతూ, వీలైనప్పుడల్లా బంతిని బంతిని బౌండరీ దాటించడంతో 10 ఓవర్లు ముగిసే సరికి పంజాబ్ 89/1తో నిలిచింది. అప్పటికి ముంబయి కాస్తయినా పోటీలో ఉంది. కానీ ఆ తర్వాత గేర్లు మార్చిన ప్రియాంశ్, ఇంగ్లిస్.. ఆ జట్టుకు ఏమాత్రం అవకాశాలు లేకుండా చేశారు. అశ్వని బౌలింగ్‌లో ఇంగ్లిస్ వరుసగా మూడు ఫోర్లు బాదగా.. హార్దిక్ ఓవర్లో ప్రియాంశ్ వరుసగా 4, 6 కొట్టాడు. వీళ్ల జోరుతో నాలుగు ఓవర్లలో 54 పరుగులు రాబట్టిన పంజాబ్.. 14 ఓవర్లలో 143/4తో లక్ష్యం దిశగా పరుగులు పెట్టింది. ఆఖరి ఆరు ఓవర్లలో పంజాబ్ 42 పరుగులు చేయాల్సిన పరిస్థితి. ప్రియాంశ్ ఔటైనా... తనపై ఒత్తిడి పెంచే అవకాశం ముంబయికి ఇవ్వలేదు పంజాబ్. శ్రేయస్ (26 నాటౌట్), ఇంగ్లిస్ ఇన్నింగ్స్‌ను నడిపించారు. 18వ ఓవర్లో జట్టు స్కోరు 171 వద్ద ఇంగ్లిస్ ఔటైనా.. పంజాబ్‌కు కంగారుపడాల్సిన అవసరం లేకపోయింది. వధేరా (2 నాటౌట్)తో కలిసి శ్రేయస్ లాంఛనాన్ని పూర్తి చేశాడు.

**రాణించిన సూర్య:** ఫామ్‌ను కొనసాగిస్తూ సూర్యకుమార్ యాదవ్ మరోసారి రాణించడంతో అంతకుముందు ముంబయి ఇండియన్స్ మెరుగైన లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. సూర్య ఎప్పటిలా విధ్వంసం సృష్టించకపోయినా.. కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టాస్ ఓడి ముంబయి బ్యాటింగ్‌కు దిగింది. జేమీసన్, అర్ష్‌దీప్ ఓవర్లలో రికిల్‌టన్ రెండేసి ఫోర్లు కొట్టాడు. ఎదుర్కొన్న తొలి 8 బంతుల్లో 5 పరుగులే చేసిన రోహిత్.. హర్‌ప్రీత్ బ్రార్ బౌలింగ్‌లో వరుసగా 6, 4 దంచేశాడు. ఆరో ఓవర్లో ఓపెనర్ రికిల్‌టన్ (27) నిష్క్రమించేటప్పటికి స్కోరు 45. రోహిత్ (24) ధాటిగా ఆడలేకపోయాడు. సూర్య కూడా నెమ్మదిగానే ఆరంభించాడు. తన తొలి 11 బంతుల్లో 12 పరుగులే చేసిన అతడు.. జేమీసన్ ఓవర్లో సిక్స్, రెండు ఫోర్లతో చెలరేగిపోయాడు. అయితే వరుస ఓవర్లలో రోహిత్, తిలక్ వర్మ (1)లను ఔట్ చేయడం ద్వారా హర్‌ప్రీత్, వైశాఖ్ ముంబయిని దెబ్బతీశారు. జాక్స్ (17) ధనాధన్ ఇన్నింగ్స్‌తో రెండు ఫోర్లు, సిక్స్ కొట్టినా.. వైశాఖ్ అతణ్ని ఎక్కువసేపు నిలువనివ్వలేదు. 13వ ఓవర్లో జాక్స్ నాలుగో వికెట్‌గా నిష్క్రమించేటప్పటికి ముంబయి స్కోరు 113. ఓ వైపు వికెట్లు పోతున్నా.. సూర్య బాధ్యతాయుత బ్యాటింగ్‌ను కొనసాగించాడు. జేమీసన్ ఓవర్లో లాంగాఫ్‌లో సిక్స్ కొట్టాడు. మరోవైపు కెప్టెన్ హార్దిక్ (26బీ 15 బంతుల్లో 2ఐ4, 2ఐ6) ఝుళిపించాడు. రెండు ఫోర్లు, రెండు సిక్స్‌లతో అలరించిన అతడు.. సూర్యతో అయిదో వికెట్‌కు 44 పరుగులు జోడించి 17వ ఓవర్లో నిష్క్రమించాడు. తర్వాతి ఓవర్లో జేమీసన్ అయిదు పరుగులే ఇచ్చాడు. కానీ నమన్ ధీర్ రెండు సిక్స్‌లు, సూర్య రెండు ఫోర్లు బాదడంతో వైశాఖ్ ఏకంగా 23 పరుగులు సమర్పించుకున్నాడు. అయితే ఆఖరి ఓవర్లో నమన్ ధీర్ (20బీ 12 బంతుల్లో 2ఐ6), సూర్యలను ఔట్ చేసిన అర్ష్‌దీప్.. మూడు పరుగులే ఇచ్చాడు. సూర్య 34 బంతుల్లో అర్ధశతకం సాధించాడు.



## ప్లేఆఫ్స్‌కు ముందు గుజరాత్‌కు కఠిన సవాల్

ఈ ఐపీఎల్ సీజన్‌లో ప్రస్తుతం టేబుల్ టాపర్‌గా ఉన్న గుజరాత్ టైటాన్స్.. ఇప్పుడు టాప్-2లో నిలిచే అవకాశాలను క్లిష్టతరం చేసుకుంది. ముఖ్యంగా కీలక సమయంలో బౌలర్ల ప్రదర్శన ఆ జట్టుకు కఠిన సవాల్‌గా మారుతోంది. గత మూడు మ్యాచ్‌ల్లో గుజరాత్ ధారాళంగా పరుగులు సమర్పించుకుంది. ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాడు టామ్ మూడీ కూడా ఇదే అభిప్రాయాన్ని చెబుతూ జట్టు ఫామ్‌పై ఆందోళన వ్యక్తం చేశాడు. "అత్యంత క్లిష్ట సమయంలో ఆ జట్టులోని కొంతమంది బౌలర్లు ఫామ్‌ను కోల్పోవడం ఆందోళనకరం. ఫైనల్స్ రేసులో ఉన్నప్పుడు.. బౌలింగ్ దళంపై అంచనాలు ఎక్కువగా ఉంటాయి. జట్టు వారిపై కచ్చితంగా నమ్మకం పెట్టుకుంటుంది. గుజరాత్ ఆడిన ఇటీవలి మ్యాచ్‌లను చూసినట్లయితే కేవలం ఒకే ఒక్క బౌలర్ అద్భుతంగా రాణిస్తున్నాడు. మిగతా వాళ్లు ఫామ్‌ను అందుకోవడానికి ఇబ్బందిపడుతున్నారు. దీంతో సాయి కిశోర్ లాంటివారిపై సహజంగానే ఒత్తిడి పెరుగుతోంది. ఈ సమస్యను అధిగమించాలంటే శుభ్‌మన్ గిల్ జట్టు.. ఎడమచేతి వాటం స్పిన్నర్ అయిన సాయి కిశోర్‌తో బౌలింగ్ ఎటాక్ మొదలుపెట్టాలి" అని మూడీ అభిప్రాయపడ్డాడు. లీగ్ దశలో గుజరాత్ ఆడిన చివరి మూడు మ్యాచ్‌ల్లో ఆ జట్టు బౌలర్లు కేవలం 10 వికెట్లు మాత్రమే పడగొట్టి మొత్తంగా 664 పరుగులు ఇచ్చారు. టైటాన్స్‌పై ఆదివారం చెన్నై జట్టు 230/5 పరుగులు చేయగా.. అంతకుముందు లఖ్‌నవూ 235/2, దిల్లీ 199/3 స్కోర్ చేశాయి. ఇందులో దిల్లీపై గుజరాత్ నెగ్గినప్పటికీ.. ఆ తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇక, ఈ సీజన్ మొత్తంలో గుజరాత్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ 23 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ రేసులో రెండో స్థానంలో ఉన్నాడు. ఆరంభంలో సిరాజ్ మెరిసినప్పటికీ.. ఆ తర్వాత పెద్దగా ఆకట్టుకోలేకపోతున్నాడు.

## రూ.20 కోట్లు ఇస్తే రెట్టింపు
# కష్టపడాలని కాదు : రహానె కీలక వ్యాఖ్యలు



కోల్‌కతా నైట్‌రైడర్స్‌లో ఖరీదైన ఆటగాడు, వైస్ కెప్టెన్ వెంకటేశ్ అయ్యర్ ఈ సీజన్‌లో పేలవ ప్రదర్శనతో విఫలమయ్యాడు. దీంతో అతడిపై విమర్శలు వస్తున్నాయి. దీనిపై ఆ జట్టు సారథి అజింక్య రహానె స్పందించాడు. ఐపీఎల్‌లో ఆటగాడి ప్రదర్శనపై ధర ఎలాంటి ప్రభావం చూపదంటూ అయ్యర్‌కు మద్దతుగా నిలిచాడు. రూ.20కోట్లకు పైగా ఇచ్చినంత మాత్రాన.. అతడు రెట్టింపు కష్టపడాలని కాదన్నాడు. "రూ.20 కోట్లు అంతకంటే ఎక్కువ అందుకుంటున్నామని ఎవరూ రెట్టింపు కష్టపడి పనిచేయరు. అలాగే.. రూ.కోటి, రూ.2కోట్లు, రూ.3కోట్లు మాత్రమే తీసుకుంటున్నామని ఎవరూ మ్యాచ్‌ను తేలిగ్గా తీసుకోరు. మైదానంలోకి వచ్చిన తర్వాత ఆటగాళ్ల ప్రవర్తనలో ఎలాంటి తేడా ఉండదు. అదే ఇక్కడ చాలా ముఖ్యం. ఒక ఆటగాడిపై మన నియంత్రణలో ఉన్న అంశాలపై మాత్రమే దృష్టిపెడతాం. వెంకటేశ్ అయ్యర్ కూడా అలాగే ఫోకస్ చేశాడు. అతడి ప్రవర్తన అద్భుతం. పేలవ ప్రదర్శన అనేది ఏ ఆటగాడికైనా ఎప్పుడో ఒక సందర్భంలో ఎదురయ్యేదే. అంతేగానీ.. ప్రైస్ ట్యాగ్ దీనికి కారణం కాదు. ప్రైస్ ట్యాగ్ గురించి అతడు ఆలోచిస్తాడని నేను అనుకోను" అని రహానె తెలిపాడు. గతేడాది ఐపీఎల్ ట్రోఫీ నెగ్గిన కోల్‌కతా.. ఈ సీజన్‌లో ఆకట్టుకోలేకపోయింది. మెగా వేలంలో రూ.23.75 కోట్లు వెచ్చించి మరీ ఈ జట్టు సొంతం చేసుకున్న వెంకటేశ్ అయ్యర్.. తన స్థాయి ప్రదర్శన చేయలేకపోయాడు. కేవలం 20.28 సగటుతో కేవలం 142 పరుగులు మాత్రమే చేశాడు. ఇక, గతేడాది జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన రింకూ సింగ్, రసెల్, రమన్‌దీప్ కూడా ఈ సారి రాణించలేకపోయారు. దీనిపై కూడా రహానె స్పందించాడు. "ఛాంపియన్‌షిప్‌ను గెలవడం, దాన్ని నిలబెట్టుకోవడం అనేది అంత తేలికైన విషయం కాదు. జట్టుతో మేం ఉత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నించాం. కానీ కొన్ని సార్లు వైఫల్యాలు తప్పలేదు. వచ్చే సీజన్‌కు బలంగా తిరిగొస్తాం" అని రహానె ఆశాభావం వ్యక్తం చేశాడు.



## లాభాల్లో ముగిసిన సూచీలు
### 25 వేల ఎగువన నిఫ్టీ

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ, ఆటో, మెటల్ స్టాక్స్ అండతో సూచీలు వరుసగా రెండో ట్రేడింగ్ సెషన్‌లోనూ లాభపడ్డాయి. ఈయూతో వాణిజ్య చర్చల గడువును జులై 9 వరకు పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో 50 శాతం టారిఫ్‌ల అమలు వాయిదా పడింది. తాత్కాలికంగా అనిశ్చితులు చల్లారడంతో ఆసియా మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. నిఫ్టీ 25 వేల మార్కు ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 81,928.95 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,721.08) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే జోరును కొనసాగించింది. ఇంట్రాడేలో 82,492.24 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 455.37 పాయింట్ల లాభంతో 82,176.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 148 పాయింట్ల లాభంతో 25,001 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 35 పైసలు బలపడి 85.10గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఐటీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.75 డాలర్లు వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,332 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఈపీఎఫ్ వడ్డీ జమయ్యేది ఎప్పుడు?
## ఆలస్యం వల్ల ప్రయోజనం కోల్పోతామా?

గడిచిన ఆర్థిక సంవత్సరానికి (2024-25) సంబంధించి ఈపీఎఫ్ఓ ట్రస్టీస్ బోర్డు 8.25 శాతం వడ్డీని ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్రానికి సిఫార్సు చేసింది. దాదాపు మూడు నెలల తర్వాత మే 24న అదే వడ్డీని కేంద్రం నోటిఫై చేసింది. ఈ వడ్డీని 7 కోట్ల మంది ఖాతాల్లో జమ చేస్తారు. ఎప్పుడు జమయ్యేది మాత్రం వెల్లడించలేదు. కొన్ని వారాల సమయం పట్టొచ్చని నిపుణులు చెబుతున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కొన్ని సాంకేతిక కారణాల వల్ల వడ్డీ ఆగస్టు- సెప్టెంబర్ మధ్య జమ అయ్యింది. ఈ సారి అంత ఆలస్యం కాకపోయినా మరికొన్ని రోజులైతే మాత్రం పట్టొచ్చని పేర్కొంటున్నారు.

### ప్రయోజనం కోల్పోతామా?

ఆర్థిక సంవత్సరం పూర్తయ్యి దాదాపు రెండు నెలలు దాటినా వడ్డీని జమ చేయకపోవడం పట్ల కొందరు సామాజిక మాధ్యమాల వేదికగా అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటైజేషన్ కాలంలో కూడా వడ్డీ జమ ఇంత ఆలస్యమా అంటూ పోస్టులు పెడుతున్నారు. ఆలస్యం వల్ల ఆ మేర చక్రవడ్డీ ప్రయోజనం కోల్పోతామన్న ఆందోళనలు కొందరిలో నెలకొన్నాయి. అలాంటి భయాలేవీ అక్కర్లేదంటోంది భవిష్య నిధి సంస్థ. ఈపీఎఫ్ఓ స్కీమ్ 1952 లోని పారాగ్రాఫ్ 60ను ఉటంకిస్తోంది. దీని ప్రకారం.. నెలావారీ రన్నింగ్ బ్యాలెన్స్‌పై పీఎఫ్ వడ్డీ లెక్కింపు ఉంటుంది. ఆ మొత్తాన్ని ఆర్థిక సంవత్సర చివర్లో ఖాతాల్లో జమ చేస్తారు.

ఇదే విషయాన్ని ఉదాహరణతో చూద్దాం.. మీరో బ్యాంకులో ఓ లక్ష రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారనుకుందాం. సంవత్సరానికి 10 శాతం వడ్డీ అనుకుంటే.. ఏడాది తర్వాత వడ్డీ రూపంలో రూ.10 వేలు అదనంగా అసలుతో కలుస్తుంది. అంటే మొత్తం రూ.1.10 లక్షలు అవుతుంది. ఇక్కడ వడ్డీని వార్షిక ప్రాతిపదికన లెక్కిస్తారు. కాబట్టి ఆపై ఏడాది నుంచి ఆ మొత్తానికి వడ్డీ అందుతుంది.

ఈపీఎఫ్ విషయంలో అలా కాదు. ఏ నెలకానెల వడ్డీ లెక్కించి ఆర్థిక సంవత్సరం చివర్లో జమ చేస్తారు. ఆ ఏడాదిలో ఓపెనింగ్ బ్యాలెన్స్ ఒక లక్ష రూపాయలనుకుందాం. దానికి ప్రతినెలా రూ.3500 చొప్పున (ఉద్యోగి వాటాం యజమాని వాటా) జమ అవుతుందనుకుంటే ఆ నెలకు క్లోజింగ్ బ్యాలెన్స్ రూ.1,03,500 అవుతుంది. వార్షిక వడ్డీ రేటు (8.25%)ను 12తో భాగిస్తే రూ.687.50 వడ్డీ వస్తుంది. (1,00,000 ఐ 8.25)/(100 ఐ 12) = 687.50). ఇలా ప్రతి నెలా క్లోజింగ్ బ్యాలెన్స్ ఆధారంగా వడ్డీని లెక్కించి ఏడాది చివర్లో అసలుతో కలుపుతారు. కాబట్టి వడ్డీ జమ ఆలస్యం అవ్వడం వల్ల ప్రయోజనం కోల్పోవడమంటూ జరగదు.




### పేరా 60 ఏం చెబుతోంది?

ఆర్థిక సంవత్సరం మొదటి తేదీ నుంచి ఆ ఏడాది చివరి తేదీ వరకు ఏ నెలకు ఆ నెల వడ్డీని గణిస్తారు. నెల నెలా లెక్కించినప్పటికీ వడ్డీ మాత్రం ఏడాది చివర్లోనే జమ చేస్తారు. ఒకవేళ ఉపసంహరణలు ఉన్నా ఆ మేర వడ్డీ తగ్గుతుంది. అలాగే, నిలిచిపోయిన ఖాతాలకు ఈపీఎఫ్ఓ ఎలాంటి వడ్డీ చెల్లించదు. అంటే ఒకవేళ ఆర్థిక సంవత్సరం మధ్యలో అకౌంట్ ఇన్ యాక్టివ్‌గా మారితే అప్పటి నుంచి ఎలాంటి వడ్డీ రాదన్నమాట.



## ఐకూ నియో 10 గేమింగ్ ఫోన్

ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ ఐకూ మరో కొత్త మోడల్‌ను దేశీయ మార్కెట్‌లో లాంచ్ చేసింది. నియో సిరీస్‌లో 10ను తాజాగా తీసుకొచ్చింది. గేమింగ్ ప్రియులను దృష్టిలో పెట్టుకుని ఈ ఫోన్ విడుదల చేసింది. 144 ఎఫ్‌పీఎస్ గేమింగ్‌తో ఈ సెగ్మెంట్‌లో వస్తున్న తొలి ఫోన్ తమదేనని కంపెనీ పేర్కొంది. దీంతో పాటు 7000 ఎంఏహెచ్ బ్యాటరీ, 120డబ్ల్యూ ఫాస్ట్ ఛార్జింగ్ వంటి సదుపాయాలు ఉన్నాయి. నియో 10 స్మార్ట్‌ఫోన్ 6.78 అంగుళాల 1.5కె అమోలెడ్ స్క్రీన్‌తో వస్తోంది. 144హెచ్‌జడ్ రిఫ్రెష్ రేటు ఉంది. 5,500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తోంది. స్నాప్‌డ్రాగన్ 8 జనరేషన్ 4 ప్రాసెసర్ ఉంది. గేమింగ్ కోసం క్యూ1 చిప్‌సెట్‌ను అమర్చారు. ఆండ్రాయిడ్ 15 ఆధారిత ఫన్‌టచ్ ఓఎస్ 15తో వస్తోంది. ఇందులో 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 882 ప్రధాన కెమెరా ఇచ్చారు. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ లభిస్తోంది. 8 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా ఉంది. ముందు వైపు 32 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. ముందూ, వెనుక కెమెరాలో 4కె వీడియోలు రికార్డ్ చేయొచ్చు. గేమింగ్ సమయంలో ఫోన్ ఓవర్ హీట్ కాకుండా 7000ఎంఏహెచ్ వ్యాపర్ ఛాంబర్ థర్మల్ మేనేజ్‌మెంట్ ఉంది. ఐకూ నియో 10లో 7000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. 120డబ్ల్యూ ఫాస్ట్ ఛార్జింగ్‌తో వస్తోంది. ఇన్‌డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్, ఐపీ 65 రేటింగ్ ఉన్నాయి. బరువు 206 గ్రాములు. ఇక ధర విషయానికొస్తే ఈ ఫోన్ మొత్తం నాలుగు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీం128జీబీ వేరియంట్ రూ.31,999కు లభిస్తుంది. 8జీబీం256జీబీ వేరియంట్ రూ.33,999, 12జీబీం256జీబీ వేరియంట్ రూ.35,999గా నిర్ణయించారు. హైఎండ్ వేరియంట్ 16జీబీం512జీబీ స్టోరేజీతో వస్తోంది. దీని ధరను రూ.40,999గా నిర్ణయించారు. ప్రీ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. జూన్ 3 నుంచి అమెజాన్, ఐకూ ఇండియా ఈ స్టోర్లలో లభ్యమవుతుంది.

రాజముద్ర
www.rajamudranews.com
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక



# అంజలి టాలెంట్‌ను గుర్తించని టాలీవుడ్

హీరోయిన్ అంజలి గురించి పరిచయం అక్కర్లేదు. తెలుగు అమ్మాయి అయినప్పటికి తమిళంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. టాలీవుడ్‌లో మాత్రం ఎప్పుడూ ఛాన్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. వెంకీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు జతకట్టిన.. అవకాశాలు మాత్రం దక్కడం లేదు. ఆమె మంచి నటిగా గుర్తింపు పొందినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజెంట్ ఆమె చేతిలో ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా కూడా లేదు. గీతాంజలి మళ్లీ వచ్చింది, గేమ్స్ ఆఫ్ గోదావరి, గేమ్ ఛేంజర్ లాంటి వరుస ప్లాపులు ఆమెకు ఛాన్సులు లేకుండా చేస్తున్నాయి. గ్లామర్ షో చేస్తూ టాలెంట్ ఉన్నప్పటికి.. టాలీవుడ్ దర్శకులు ఆమెను కన్సిడర్ చేయడం లేదు. కానీ..తెలుగు ఇండస్ట్రీ కాదంటున్నా.. తమిళ చిత్ర పరిశ్రమ అంజలికి ఎప్పుడూ ఛాన్సులు ఇస్తూనే ఉంది. రీసెంట్‌గా 'మదగజరాజా'తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ తెలుగమ్మాయి.. ప్రస్తుతం కోలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. 'ఈగై' తో పాటు- 'పరందు పో' అనే మూవీ చేస్తోంది. పరాయి ఇండస్ట్రీ హీరోయిన్స్ ని కోట్లు పెట్టి తీసుకుంటారు.. కానీ తెలుగు టాలెంటెడ్ యాక్టర్స్ ను మాత్రం గుర్తించరు అనే అపవాదు ఎప్పటి నుంచో ఉంది. ఇక అంజలి విషయంలో ఇదే జరుగుతుంది.

## పవన్ కళ్యాణ్ సినిమాలు

# ఆపే దమ్ము ఎవరికీ లేదు

- మరి హరవీరమల్లు విషయంలో తప్పుగా వెళ్లింది
- థియేటర్ల బంద్ అన్నది లేనేలేదు
- మంత్రి దుర్గేశ్‌కు ఇదే విషయం చెప్పా : నిర్మాత దిల్ రాజ్



**హైదరాబాద్, మే 26 :** పవన్ కళ్యాణ్ సినిమాలు నడవకుండా ఆపే దమ్ము ఎవరికీ లేదని, థియేటర్ల మేసివేత జరగదని నిర్మాత దిల్‌రాజ్ స్పష్టం చేశారు.రెంట్,పర్సెంట్ గొడలవలతో అనవసరంగా థియేటర్ల మూత అంశం ప్రచారం జరిగిందన్నారు. థియేటర్ల వివాదం అంశం మీద అనేక చర్చలు జరుగుతున్న క్రమంలో నిన్న అల్లు అరవింద్ తర్వాత సోమవారం దిల్ రాజు మీడియా ముందుకు వచ్చారు. నిర్మాతలందరం ఎగ్జిబిటర్ల సమస్యలపై చర్చించాం. 'హరిహర వీరమల్లు' విషయంలో తప్పుగా వెళ్లింది. పవన్‌కల్యాణ్ సినిమాలను ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదు. మంత్రి దుర్గేష్నుకు ఫోన్ చేస్తే థియేటర్లు మూసివేయరని స్పష్టంగా చెప్పా. తప్పుడుగా సమాచారం వచ్చిందని ఆయనకు వివరించా. జూన్ నెలంతా పెద్ద సినిమాలున్నాయి. ఈ సమయంలో సినీ పరిశ్రమను ఎలా కాపాడుకోవాలనేదే అందరి తపన అని అన్నారు. జూన్, జులై, ఆగస్టు సినిమాలకు కీలక సీజన్. ఈస్ట్ గోదావరిలో ఓ వ్యక్తితో మొదలైన సమస్య తెలంగాణకు ఆపాదించారు. సినిమా వాళ్లకు రెండూ ప్రభుత్వాలు చాలా ముఖ్యం. సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్యలో అనుసంధానంగా ఉండాలనే సీఎం రేవంత్‌రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా పెట్టారు. కళ్యాణ్‌గారు చెప్పాక పక్కంటికి వెళ్లినంత సులభంగా వెళ్లి పేపర్ పట్టుకొని టికెట్ ధరలు పెంచుకొని వస్తున్నారు. అందరం కలిసి ఐక్యంగా ఉండాలనే ఆలోచన మా దగ్గర తక్కువ. ఉత్తరాంధ్రలో మాకు డిస్ట్రిబ్యూషన్ ఆఫీసు ఉంది, అక్కడ 20 థియేటర్లు ఉన్నాయి. రెండు ప్రభుత్వాలు సినీ పరిశ్రమకు అండగానే ఉన్నాయి. ఛాంబర్‌లోనే కొట్టుకుంటారు. ఐక్యత లేదు. ఈ ఎపిసోడ్‌తో ఇప్పటికైనా తెర దించుదాం అని దిల్‌రాజు అన్నారు. ఇకపోతే అసలు ఈ వివాదం ఎక్కడ మొదలైంది అనే విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ అంశం ఎక్కడ మొదలైంది అంటే ఏప్రిల్ 19వ తేదీన ఈస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటర్స్ ఎగ్జిబిటర్స్ అందరూ ఒక మీటింగ్ పెట్టుకున్నారు. అప్పుడు ఆ మీటింగ్ లో ఎగ్జిబిటర్లు వాళ్లకున్న సమస్యలు చెప్పుకొని రెంటల్ విధానాల్లో సినిమాలు ఆడిస్తే మాకు వర్కౌట్ కావడం లేదు కాబట్టి మాకు పర్సంటేజీ విధానం ఉంటే బాగుంటుందని డిస్ట్రిబ్యూటర్లకు చెప్పడం జరిగింది. ఈరోజు ప్రతి సినిమా సంవత్సరంలో 150 సినిమాలు రిలీజ్ అయితే 90 సినిమాలు అందరూ పర్సంటేజ్ విధానంలోనే రిలీజ్ చేస్తున్నారు. కొన్ని సినిమాలు మాత్రమే రెంట్ ఆర్ పర్సంటేజ్ విధానాల్లో ఆడుతున్నారు. అక్కడే ఎగ్జిబిటర్లకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈస్ట్ గోదావరిలో డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్లు మీటింగ్ పెట్టుకుని వారు ఈ విధానం తీసుకురావాలని కోరడం జరిగింది. అయితే డిస్ట్రిబ్యూటర్లు ఆ విషయాన్ని ఒప్పుకోలేదు. అదే విషయం మా హైదరాబాదులో ఉన్న నిర్మాతల దృష్టికి వచ్చింది. ఏప్రిల్ 26వ తేదీన నిర్మాతల గిల్డ్ మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్ సమయానికి ఒకవేళ జూన్ 1వ తేదీకి వారు కోరుకున్న విధంగా పర్సంటేజీ విధానంలో సినిమాలు ఆడించకపోతే సినిమా థియేటర్లో ఆపాలమే నిర్ణయం తీసుకున్నట్లు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇది ఎగ్జిబిటర్లు డిస్ట్రిబ్యూటర్లు మధ్య ఈస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన సంఘటన.. అది మా గిల్డ్ దృష్టికి వచ్చినప్పుడు గిల్డ్ లో ఉన్న నిర్మాతలు అందరూ అసలు వాళ్ళకి ఎందుకు వర్కౌట్ కావడం లేదు అని ఆలోచించి, ఒక ఆరు నెలలు వారికి అవుతున్న ఖర్చు ఏమిటి వారికి వస్తున్న ఆదాయం ఏమిటి అనే విషయాలు బేరీజు వేసి వారికి ఎందుకు వర్కౌట్ అవడం లేదు అనేది పరిశీలించడం కోసం వారిని స్టేట్‌మెంట్స్ తీసుకురావాలని అడుగుదామనుకున్నాం. వచ్చినప్పుడు డిస్కషన్ లో పెట్టి నిజంగా ఎగ్జిబిటర్లకు సమస్య ఉందా లేదా అనేది పరిశీలించాలి అనుకున్నాం. నిజానికి నేను డిస్ట్రిబ్యూటర్ గా దాదాపు అన్ని ఏరియాలో కవర్ చేస్తున్నాను. ఎగ్జిబిటర్ల కష్టాలు కూడా మాకు తెలుసు. మేము నిర్మాతలుగా లేదా డిస్ట్రిబ్యూటర్లుగా బాగా డబ్బులు వస్తుంటే మొదటి వారం రెంట్ ఇస్తున్నాం రెండోవారం పర్సంటేజీ విధానం ఇస్తున్నాం. ఇది వాళ్లకు నిజంగా ఇబ్బందికరమైన విషయమే. దానికి సొల్యూషన్ మేము చాలా రోజుల నుంచి అనుకుంటు-న్నాం కానీ ఉన్న పరిస్థితుల కారణంగా నిర్మాతలు కూడా హ్యాపీగా లేరు. కాబట్టి ఆ సొల్యూషన్ రావడం లేదు. అని ఆయన అన్నారు.




## గ్యాంబ్లర్ టీజర్ రవిడుదల

సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గ్యాంబ్లర్స్'. చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమా జూన్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'యుద్ధం ఎక్కడ మొదలు పెట్టాలో తెలియాలి.. జూదం ఎక్కడ ఆపాలో తెలియాలి' అనే డైలాగుతో ప్రారంభమైన టీజర్ ఆసక్తిగా ఉంది.




## కన్నప్పలో ప్రభాస్ పాత్ర

# అమోఘం

### ప్రమోషన్ కార్యక్రమంలో మంచు విష్ణు

కన్నప్ప ప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి. జూన్ 27న వస్తున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభాస్, కాజల్, అక్షయ్ కుమార్, మోమన్ లాల్ కీలక పాత్రల్లో చేస్తున్న సంగతి తెలిసిందే కదా. అయితే ప్రభాస్ పాత్ర గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభాస్ పాత్ర గురించి మంచు విష్ణు రకరకాల కామెంట్లు- చేస్తూ వస్తున్నాడు. తాజాగా ప్రభాస్ పాత్ర కన్నప్పలో ఎంత టైమ్ ఉంటుందో చెప్పి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈ సినిమాలో ప్రభాస్ ను అతిథి పాత్ర కోసం తీసుకోవాలని ముందుగా అనుకున్నాం. కానీ తర్వాత 30 నిముషాల వరకు ప్రభాస్ పాత్రను పెంచేశాం. చివరి 50 నిముషాలు ప్రభాస్ ను ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేస్తారు. నాకు తెలిసి ఈ పాత్ర ప్రభాస్ లైఫ్ లో ది బెస్ట్ అవుతుందని నేను అనుకుంటు-న్నాను. పాత్ర అద్భుతంగా వచ్చింది. ప్రభాస్ హైట్, ఫేస్ కట్ అవన్నీ దృష్టిలో పెట్టు-కుని డిజైన్ చేశాం. ప్రభాస్ కు మా నాన్న మోహన్ బాబుకు మధ్య వచ్చే సీన్లు అద్భుతంగా ఉంటాయి. ఇందులో మోహన్‌లాల్ పాత్ర 15 నిమిషాలు, అక్షయ్ కుమార్ 10 నిమిషాలు కనిపిస్తారు. సినిమా మొత్తం3 గంటల 10 నిమిషాలు ఉంటుంది. ప్రభాస్ పాత్ర మూవీపై మంచి ఇంపాక్ట్ చూపిస్తుంది' అంటూ చెప్పారు విష్ణు.





## 28న మిరాయ్ మూవీ టీజర్

హనుమాన్' మూవీతో తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. ఒక్కసారిగా పాన్ ఇండియా హీరో అయ్యాడు. తెలుగు సూపర్ హీరోగా మారిపోయాడు. దీంతో తన తదుపరి ప్రాజెక్ట్‌లు ఆచితూచి ఎంచుకుంటూ వస్తున్న తేజ, ప్రస్తుతం 'మిరాయ్' అనే చిత్రంలో ఫుల్ బిజీగా ఉన్నాడు. సూపర్ యోధ పాత్ర కోసం మరోసారి కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు తేజ. మనోజ్ మంచు విలన్‌గా, రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ఇక తాజాగా ఇప్పుడు మూవీ టీం నుంచి అప్డేట్ అయితే వచ్చింది. మే 28న టీ-జర్ రాబోతున్నట్లు- ప్రకటించారు. మిరాయ్ టీజర్ వచ్చిన తర్వాత లెక్క వేరేలా ఉంటు-ందని టీ-ం హైప్ పెంచేస్తోంది. కాగా ఈ ప్రకటనలో భాగంగా ఓ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తేజ రన్నింగ్ -ట్రైన్ పై వెళ్తు కనిపించాడు. ఇక వీరికి తగ్గట్టు-గా రానా కూడా మిరాయ్ మీద అంచనాలు పెంచే పనిలో పడ్డారు. కాగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో, 2డీ, 3డీ ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.

## అత్యాచార బెదిరింపులపై

# చట్టపరమైన చర్యలకు సిద్ధమైన కెనీషా..

నటుడు జయం రవి, గాయని కెనీషా రిలేషన్‌లో ఉన్నట్లు ఎంతోకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తనకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి అత్యాచార బెదిరింపులు వస్తున్నాయంటూ కెనీషా ఇటీవల సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా అలాంటి సందేశాలు పంపుతున్న వారిపై చట్టపరమైన చర్యలకు సిద్ధమైనట్లు ఆమె టీమ్ తెలిపింది. కెనీషా పరువుకు భంగం కలిగించేలా సందేశాలు పంపినా, బెదిరించినా.. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె టీమ్ పేర్కొంది. ఇన్‌స్టాలో వచ్చే అసభ్యకరమైన, అశ్లీల సందేశాల వల్ల ఆమె మానసికంగా కుంగిపోతున్నట్లు తెలిపింది. అలాంటి మెసేజ్‌లు పంపితే ఆ స్క్రీన్‌షాట్‌లను ఆధారంగా చేసుకొని నోటీసులు పంపుతామని వెల్లడించింది. ఇలాంటి పనులు ఆపకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటా అని హెచ్చరిస్తూ పంపే నోటీసులను గాయని తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. తనను కొందరు వేధిస్తున్నారంటూ కెనీషా ఇటీవల సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఆ సందేశాల స్క్రీన్ షాట్‌లను పంచుకుంటూ..



తప్పు చేస్తే శిక్ష అనుభవించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే నిజం బయటపడాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. తప్పు చేస్తే.. చట్టం వేసే శిక్షను అనుభవించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. అప్పటి వరకూ తనను ద్వేషించొద్దని.. ప్రశాంతంగా బతకనివ్వాలని పోస్ట్‌లో రాసుకొచ్చారు.

## ఓటీటీలోకి 'రెట్రో'.. అధికారికంగా ప్రకటించిన సంస్థ

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'రెట్రో'. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రొమాంటిక్ యాక్షన్ ఫిల్మ్‌గా రూపొందిన ఈ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. మే 31 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులోకి రానుంది. గత కొన్నిరోజులుగా ఈ సినిమా ఓటీటీ విడుదలపై వార్తలు వచ్చినప్పటికీ తాజాగా నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా తేదీని ప్రకటించింది. సూర్య సరసన పూజా హెగ్డే నటించిన ఈ సినిమాలో జయరామ్, నాజర్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో కనిపించారు. కథేంటంటే..: పారి అలియాస్ పార్వేల్ కన్నన్ (సూర్య) చిన్నతనంలోనే పుట్టిన ఊరికి.. తల్లిదండ్రులకు దూరమవుతాడు. ఎవరూ లేని అనాథగా ఉన్న అతన్ని గ్యాంగ్‌స్టర్ తిలక్ (జోజు జార్జ్) తనకి ఇష్టం లేకున్నా భార్య కోరిక మేరకు దత్తత తీసుకుంటాడు. ఓ సందర్భంలో తిలక్‌ను శత్రువుల మట్టుపెట్టేందుకు ప్రయత్నించగా.. ఆ ప్రమాదం నుంచి పారి అతన్ని కాపాడి నిజమైన కొడుకుగా అతని మనసులో స్థానం సంపాదించుకుంటాడు. అలా.. తిలక్ నీడలోనే మరో



శక్తిమంతమైన గ్యాంగ్‌స్టర్‌గా ఎదుగుతాడు. అయితే రుక్మిణి (పూజా హెగ్డే)ని ప్రేమించి పెళ్లి చేసుకున్నాక హింసాత్మక జీవితానికి ముగింపు పలకాలని నిర్ణయించుకుంటాడు. హింసను వదిలేసి భార్య రుక్మిణితో కలిసి ప్రశాంతంగా జీవించాలనుకున్న పారి తాను అనుకున్నది సాధించాడా?అతని గతం.. దాంట్లో దాగున్న రహస్యాలేంటి?అన్నది చిత్ర కథ

Printed, Published and Owned by **RAVU RAJITHA**, **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98,
**RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com